




## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025 సంవత్సరం అందరికీ శాంతి, సంతోషం, ఆరోగ్యం, అభివృద్ధి కలిగించాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన చిట్ట చివరి కుటుంబం వరకు చేరేలా అన్ని శాఖల అధికారుల సమిష్టి కృషితో ముందుకు వెళ్తామని పేర్కొన్నారు.

2లో...


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 1, జనవరి 2025 16 పేజీలు




# సరికొత్త ఆశలతో..

## నూతన సంవత్సరంలోకి

### 2024కి వీడ్కోలు... 2025కు ఘన స్వాగతం

### అర్ధరాత్రి కేకులు కట్ చేసి వేడుకలను జరుపుకున్న యువత

హన్మకొండ బ్యూరో, ప్రభాతవార్త: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం అర్ధరాత్రి వరకు ఆడిపాడి చిందులేసి సరిగ్గా 12 గంటలు అవగానే నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. విందులూ, వినోదాలతో నూతన సంవత్సరానికి స్వాగతం చెప్పారు. పాత సంవత్సరానికి బైబై అంటూ.. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఒకరికొకరు వేడుకల్లో మునిగి తేలారు. మహిళలు, యువతులు తమ ఇళ్లముందు రంగురంగుల రంగవల్లులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు తమకు వచ్చిన బెస్టు ముగ్గులను ఎంపిక చేసుకొని రంగులద్దారు. రెస్టారెంట్‌లు, బార్‌లు, వైన్‌షాపులు అన్ని కిక్కిరిసిపోయాయి.

2 లో..

# కమలాపూర్‌లో విషాదం



### మైక్రో ఫైనాన్స్ వేధింపులతో భార్యాభర్తల ఆత్మహత్య

### అనాధలుగా మారిన ఇద్దరు చిన్నారులు

12లో..

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త: భూపాలపల్లి మండలంలోని కమాలాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బానోత్ దేవేందర్(37) చందన(32) భార్యభర్తలు జిల్లా కేంద్రంలో మైక్రో ఫైనాన్స్ సంస్థలలో గతంలో రుణాలు తీసుకున్నారు.

# నిర్లక్ష్యపు నీడలో గౌరారం ప్రాజెక్టు పనులు

2 లో..



### పట్టింపులేనట్లుగా సాగునీటి శాఖ అధికారులు

### ఏడాది కిందటే టెండర్లు అయినా కాలయపనలో పనులు

### వృథాగాపోతున్న వాగు నీళ్లు

తాడ్వాయి ప్రభాతవార్త, డిసెంబర్ 31: సాగునీటి ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యం చేయద్దని ప్రభుత్వం అధికారులును హెచ్చరిస్తుంది. మారుమూలలోని గిరిజన గ్రామాలలో ఈప్రాజెక్టు పనులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. నిధులను మంజూరి చేసినప్పటికీ అధికారుల పట్టింపులేనితనం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కనిపిస్తుంది.

# నిర్లక్ష్యపు నీడలో గౌరారం ప్రాజెక్ట పనులు





మొదటి పేజి తురువాయి..

ఎడాది కింద టెండర్లు పూర్తయినా కాంట్రాక్టర్ రెండురోజుల కిందటనె వాగును సందర్శించారు. షట్టర్లను ఊడదీసి మీషన్ల కోసం ఎదురుచూస్తున్నాడు నెలకిందటనే పనులు ప్రారంభించవలసిఉంది. కానీ అధికారులు కూడ పనులవైపున చూడకపోవడం జరుగుతుంది. సాగునీటిశాఖ అధికారులు పరశీలన చేయల్సిఉంది. కాని ఇటు వైపు కన్నెత్తి చూడటం లేదంటున్నారు.ఏడాది కిందటె చేయల్సిఉంది ప్రాజెక్టుపనులపై గిరిజనులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. పనులుపూర్తయితె భూములకు సాగునీళ్లు అందు తాయని గిరిజన రైతులు అంటున్నారు.సాగునీళ్ల లేక పంటలు సాగుకావలసిన భూముల్లో మొక్కజోన్న,మినుములు వేరుశనగ లాంటి ఆరుతడి పంటలుచేస్తున్నారు .ఎన్నొఏండ్లుగ సాగునీళ్లులేక పంటలు ఎండిపోతున్నాయి.సీతక్క కృషితో పనులు మంజూరైతె కాంట్రాక్టర్ నిర్లక్షం, అధికారులు చూడకపోవడం, పనులుమాత్రం కాలయాపన చేస్తున్నారు. వేసవికాలం వచ్చేదాక చూడటం తు తు మంత్రంగ చేసివదిలేయడం కాంట్రాక్టర్లపనులు జగమేరిగిన సత్యమె అవుతుంది. ఖిఖిదేవుడు వరమిచ్చినా పూజారి కనికరించడు“ అనెచందంగా ప్రాజెక్టుపనులు మారాయని అంటున్నారు. ఇప్పటికిన తొందరగ పనులుచేసెవిధంగా కలెక్టర్ చర్యలుతీసుకోవాలనికోరుతున్నారు.పనులు వెనుకబడుటకు కాంట్రాక్టర్లు, అధికారులే కారనం అవుతున్నారనె విమర్సలు వస్తున్నాయి. ప్రాజెక్టునిర్మాణం సకాలంలో పూర్తయితె అయిదుగ్రామాలలోని చెరువుల్లోకి ఈగౌరారంవాగు నీళ్లు పోవడంతొ ఆచెరువుల కిందగల ఆయకట్టు భూములు ఇప్పటికంటె ఎక్కువగ సాగులోకి వస్తాయని ఆయాగ్రామాలకు చెందినరైతులు అంటున్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

మొదటి పేజి తురువాయి..

ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన చిట్ట చివరి కుటుంబం వరకు చేరేలా అన్ని శాఖల అధికారుల సమిష్టి కృషితో ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితాలు ఆనందమయం కావాలని అన్నారు. జిల్లా అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. అధికారులకు బోకేలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ఇతర సామగ్రి ఇవ్వాలని ఆయన సూచించారు. శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే వివిధ శాఖల అధికారులు, తదితరులు బోకేలు, పుష్ప గుచ్చాలకు బదులు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ల వంటివి అందించి పేద విద్యార్థులకు చేదోడువాదోడుగా నిలవాలని తెలిపారు. త్వరలోనే వాటిని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## సమగ్ర శిక్షా ఉద్యోగులు 22వ రోజు రోడ్లు ఊడ్చుతూ నిరసన

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 31*

జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్యదర్శులు మొల్గూరి కృష్ణ బొమ్మగాని రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు పీసీసీ అధ్యక్ష హోదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వెంటనే సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానన్న హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిన్న జరిగిన చర్చలు నిరాశను మిగిల్చాయాని , రెగ్యులర్ చేస్తూ జీవో ఇచ్చే వరకు సమ్మె విరమించేది లేదని విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా వెంటనే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. సమ్మెకు మద్దతు గా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మురళీ కృష్ణ, పట్టణ కార్యదర్శి సూర్య తేజ హాజరు అయ్యారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, ఎమ్ నీలాంబరి,మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధి కారి పుష్పల త, సాయిలు , ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న, శ్రీనివాస్, వి రమేష్, వసంత, సుజాత, నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య, భిక్షం, బిక్షమా చారి, మొయిజ్ ఖాన్, పరమేశ్,నాగభూషణం చారి, రహీం, పాండునాయక్,జానయ్యా,చంద్రమోళి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## సరికొత్త ఆశలతో నూతన సంవత్సరంలోకి ..

మొదటి పేజి తురువాయి..

గాయాలు మిగిల్చి మరి కొన్ని గాయాలు రగిల్చి చిన్ని గుండెల్లో కొన్ని ఆనంద క్షణాలను పంచి.. మరికొన్ని కన్నీళ్లను తెప్పించి 2024 వెళ్ళిపోయింది.. కండ్లు మూసి తెరిచే లోగానే మరో ఏడాది కరిగిపోయింది. రైతుల కష్టాలు, మానవత్వం మంటగలిపిన సంఘటనలు, వెళ్లోస్తామంటూ.. తిరిగిరాని లోకాలకు పంపించిన ప్రమాదాలు, సెల్‌పోన్‌తో సిల్లి సంబందాలు, సామాన్యుడి జేబుకు చిల్లులు పెట్టిన ధరలు, ధర్నాలు, రాస్తారోకోలు, హత్యలు, అత్యాచారాలు, ప్రేమ వేధింపులు, ర్యాగింగ్‌లు తదితర వాటి మధ్య సెలవంటూ వెళ్లిపోతున్న 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ...2025 అయినా రక్తసిక్తం లేకుండా మనిషి మనిషిగా బతికే ఆనందాలు తీసుకువస్తుందని కొత్త ఊహలు, కొత్త కోరికలు, కొంగొత్త ఆలోచనలు, మరిన్ని ఆశలతో నూతన సంవత్సరం మానావాళికి శుభాన్ని కలిగిస్తుందని ఆశిస్తూ.. కొత్త సంవత్సరానికి స్వాగతం చెబుతూ.. నూతన సంవత్సర వేడుకలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి 12 గంటలు కాగానే యువతి, యువకులు కేకులను కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. బైక్‌లపై తిరుగుతూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నా పెద్ద తేడా లేకుండ కొత్త సంవత్సరం వేడుకలను జరుపుకున్నారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండ పోలీసులు గట్టి బంబోబస్తును ఏర్పాటు చేశారు.



## శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

### ముంపు ప్రాంతాలను సందర్శించి అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే రేవూరి

**నడికూడ,డిసెంబర్31,ప్రభాతవార్త:** నడికూడ మండలం నార్లాపూర్ గ్రామంలోని ముంపు ప్రాంతాలను మంగళవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అధికారులతో సందర్శించి గ్రామం ముంపుకు గురి కాకుండా శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామంలోని పెద్దవాగు,బ్రడ్జి,చెక్‌డ్యాం,మత్తడి కాల్వను పరిశీలించారు.కల్వర్టు ఇరువైపులా,మత్తడి ఇరువైపుల ఉన్న పిచ్చి చెట్లను తొలగించాలన్నారు.గ్రామాన్ని అన్ని విదాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబందిత అధికారులు,కాంగ్రేస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది

### ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే రేవూరి

### ప్రధానోపాధ్యాయులు సుదర్శన్‌కు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే



**నడికూడ,డిసెంబర్31,ప్రభాతవార్త:** కాంగ్రేస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు.నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు.పాఠశాల తరగతి గదులు,లైబ్రరీ,వంటగది,స్కూల్ బ్యాంక్ ఆప్ చర్లపల్లిని పరిశీలించారు.అంగన్వాడి సమీపంతో కమ్యూనిటి కిచెన్ విదానాన్ని పరిశీలించారు.ఇందులో భాగంగా విద్యార్థులతో రాగి జావ తాగి,విద్యార్థులతో కలిసి నూతన క్యాలండర్ ఆవిష్కరించారు.ఈ సందర్బంగా స్కూల్ పరిసరాలను చూసి ప్రధానోపాద్యాయులు అచ్చ సుదర్శన్‌ను అభినందించారు.విద్యార్థుల సంక్షేమమే ద్యేయంగా కాంగ్రేస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

## పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ అందజేత

**నడికూడ,డిసెంబర్31,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ ఆద్వర్యంలో వాటర్ ఫ్యూరిఫైర్ అందజేశారు.17 వేల రూపాయల విలువ గల వాటర్ ప్యూరిఫైర్‌ను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ రీజనల్ చైర్మన్ మాదంశెట్టి సంపత్ మాదంశెట్టి సదానందం జ్ఞాపకార్ధం అందజేనట్టు ప్రధానోపాద్యాయులు దొంతుల శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థులకు పరిశుభ్రమైన నీటిని అందజేయాలని దాహర్తిని తీర్చేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.



# ప్రజావ్యతిరేఖ విధానాలను అవలంబిస్తున్నాయి : సిపిఎం

*నెల్లికుదురు,డిసెంబర్ 31, ప్రభాతవార్త*

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేఖ విధానాలను అవలంబిస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరై మాట్లాడుతూ...దేశంలో పరిపాలిస్తున్న బిజేపి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా ప్రజల్లో ఉన్మాదాన్ని రెచ్చగొడ్తూ కాలయాపన చేస్తు దేశాన్ని అప్పులపాలు చేస్తుందని, సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానం చేసిన మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విదానాల పట్ల ఉద్యోగాలు పోయ్యే పరిస్దితి ఎర్పడిందన్నారు.అదే విదంగా రాష్ట్ర ప్రభుత్వం



ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని దుయ్యపట్టారు. పూర్తి స్దాయిలో రుణమాఫీ,రైతు భంధును అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని, తక్షణమే అమలు చేయాలని, లేనియేడల రైతుల ఆగ్రహానికి గురికావల్సి వస్తుంద న్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి రాజన్న,మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు, బాబుగౌడ్, పుల్లన్న, నర్స న్న, ఉప్పలయ్య, ఎల్లయ్య, వీరయ్య, ఏకాంతం,వెంకన్న,తోట శ్రీను, దండంపల్లి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## మదర్స్‌లాండ్ హైస్కూల్‌లో ఘనంగా సాంప్రదయ వస్త్ర ప్రదర్శన

*నర్సంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



పట్టణంలోని మదర్స లాండ్ హైస్కూల్లో సాంప్రదాయ వస్త్ర ప్రదర్శన కార్యక్రమాన్ని ఆహ్లాదకరమైన వాతావరణంలో చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా పాఠశాల చైర్మన్ పాషికంటి రమేష్, ప్రిన్సిపాల్ పాషికంటి కవిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థి విద్యార్థులు వివిధ రంగులలో సాంప్రదాయ వస్త్రాలు ధరించి అందరిని ఆకర్షించారు. పల్లెటూరు వాతావరణంలో నివసించే పెల్లటూరు అమ్మాయిలుగా, రైతులుగా, ఒక లాయర్‌గా, ఒక డాక్టర్‌గా, పోలీస్ ఆఫీసర్‌గా, వివిధ వేషాదారణలతో తోటి విద్యార్థులను ఆకర్షించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ పట్టణ వాతావరణంకు అలవాటు పడి పల్లెటూరు వాతావరణం మరిచిపోతున్నారని తెలిపారు. పల్లెటూర్లు మన సాంప్రదాయాలకు, సంస్కృతులకు చిహ్నాలని తెలియజేసి, మన నిత్య జీవితంలో ఎలా ఉండాలో నేర్చుకొని, మన సంస్కృతి సాంప్రదాయాలు మరిచిపోకుండా ఉండి వాటి అభివృద్ధిలో పాటుపడాలని తెలియజేశారు. అనంతరం మంచి వేశాదారణతో ఆకర్షించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## బాలాజీ టెక్నో స్కూల్లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

*నర్సంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



ప్రతి సంవత్సరం ఒక కొత్త క్యాలెండర్ మన జీవితంలోకి వస్తుందని ఈ నూతన క్యాలెండర్‌తో పాటు అనేక కొత్త కొత్త ఆశలు, ఆశయాలతో మనం చేరుకోవలసిన గమ్యాలు ఏర్పడుతాయని, వాటికి అనుగుణంగా మనం మరింత నూతనోత్సాహంతో పనిచేయవలసి ఉంటుందని అటువంటప్పుడే ఈ నూతన సంవత్సరాలు జరుపుకోవడానికి ఒక అర్థం ఉంటుందని బాలాజీ విద్యాసంస్థల అధినేత డా. అండ్ర రాజేంద్రప్రసాద్‌రెడ్డి అన్నారు. 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, 2025 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ లక్నెపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేవలం ఈ ఒక్క రోజు ఆనందానికి పరిమితం కాకూడదని ఇష్టంతో కష్టపడి మీరు అనుకున్న గమ్యాలను చేరుకునేందుకు కొత్త ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ సూచించారు. అనంతరం కేక్ కట్ చేశారు. బాలాజీ స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్, ఎండి రియాజుద్దీన్, క్రాంతికుమార్, ప్రదీప్, భవానీచంద్, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తక్కళ్లపల్లి

*ఖానాపురం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



మండలంలోని వేపచెట్టుతండా 365 హైవే రోడ్డు హనుమాన్‌దేవాలయంలో రోడ్డుకు అడ్డంగా ఉండటంతో పక్కనే పునర్ ప్రతిష్టాపన చేశారు. అందులో భాగంగా నియోజకవర్గ కన్వీనర్ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు అంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం చుట్టు ప్రహారి గోడ, ఎండోమెంట్ కింద వేవాలయ నిర్మాణం స్వయంగా నిర్మిస్తామని ఎమ్మెల్యే మాట ఇవ్వడం జరిగిందని, గత ఆరు సంవత్సరాల నుండి నిర్మాణం గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అలాగే పడవబడి ఉంది కాబట్టి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ఇంజనీర్లతో కాంట్రాక్టర్లతో మాట్లాడి రోడ్డు పనులు, అంజనేయస్వామి దేవాలయ పనులు త్వరగా పూర్తి కావాలని కోరారు. అయితే ఈ రోజు రవీందర్‌రావు మాట్లాడుతూ గుడిచాలా విశాలంగా ఉంది అని రోడ్డు పనులు చెప్పిన విధంగా త్వరితగతిన అయ్యాయని తెలిపారు. అందులో భాగంగానే ఎంపిటీసీ పూల్‌సింగ్ బుదరావుపేట ఎంపీటీసీ బిక్కి మురళి సోమన్న, గ్రామ పార్టీ బాధ్యులు, గుగులోతు రాజు, మూడు దేవేందర్, మూడు రమేష్, ధరావత్ రాములు, మూడు స్వామి, ఇతర తండా పెద్ద మనుషులు బాధ్యులు పాల్గొన్నారు.

## గ్రామాల మధ్య చిచ్చు పెట్టడం తగదు

*చెన్నారావుపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

విలీన ప్రక్రియ పేరుతో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాల మధ్య చిచ్చుపెట్టడం తగదని బిఆర్‌ఎస్ మండల నాయకుడు అమ్మ రాజేష్ అన్నారు. ఈ మేరకు మండలంలోని అమీనాబాద్ గ్రామంలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన తండాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసిందన్నారు. అలాంటి వాటిని తిరిగి ఉమ్మడి గ్రామాల్లో కలుపాలనడం విడ్డూరంగా ఉందన్నారు. అసలు గ్రామాన్ని ఎందుకు విలీనం చేస్తున్నారనే అంశంపై అనుమానాలు ఉన్నాయన్నారు. దీనిపై వచ్చే అనుమానాలను తొలగించి జరిగే లాభాలపై ప్రజలకు సమగ్రంగా తెలియజేయాలన్నారు. అంతేతప్పా కేవలం రాజకీయ స్వార్థంతో ఇలా విలీనం చేయడం మంచిది కాదన్నారు. ఈ నిర్ణయాన్ని తమ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ మురహరి రవి, బిఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నార్లాపురం ఐలయ్య, కడారి సాయిలు, సొసైటి డైరెక్టర్ ముస్కు ఐలయ్య, మేడి రాజ్‌కుమార్, పల్లకొండ తిరుపతి, గుండెబోయిన రమేష్, ఎర్ర రాజిరెడ్డి, అన్న రమేష్, అమ్మ రవి, గోవిందు సంపత్, ఎల్లయ్య, తదితరులు ఉన్నారు.



# తొర్రూరు వార్త

## విద్యార్థులు ఇష్టంతో చదువాలి

*నర్సింహులపేట,డిసెంబర్ 31, ప్రభాతవార్త*



విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు లయిన్స్‌క్లబ్ ఆఫ్ టీచర్స్ తొర్రూరు,న ర్సింహులపేట గ్రామస్తులు యదల్లా రవీందర్‌రెడ్డి దాతృత్వంతో మొత్తం 73మంది విద్యార్థులకు అల్‌ఇన్‌వన్ స్టడిమెటీరియల్‌ను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అత్యుత్తమ ఫలితాల కోసం విద్యార్థులు రాణించే విదంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ఎచ్ఎం వెన్నం వెంకట్‌రెడ్డి, ప్లానింగ్ కోఅర్డినేటర్ పూర్ణచందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభ తీర్మాణం లేకుండా విలీనం సబబుకాదు

*నర్సింహులపేట,డిసెంబర్ 31, ప్రభాతవార్త*



ప్రజల అభిప్రాయం తీసుకోకుండా గ్రామసభ నిర్వహించకుండా అధికార పార్టీ నాయకులు చెప్పారని అధికారులు గ్రామాన్ని వెరే పార్టీ నాయకులు చెప్పారని అధికారులు గ్రామాన్ని వెరే గ్రామపంచాయతీల్లో విలీనం చేయడం తగదని గొల్‌బొడ్కా తండా బిఆర్‌ఎస్ నాయకుడు బాదావత్ తీవ్రంగా ఆరోపించారు. మంగళవారం తండావాసులతో కలిసి వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...గ్రామాన్ని మరో గ్రామపంచాయతీల్లో కలుపాలంటే పార్టీలకతీతంగా గ్రామప్రజల సంపూర్ణ అనుమతితొనే విలీనం చేయాలని, అంతేకానీ ఏకాంగ్రేస్ నాయకులో, మరే ఇతర నాయకులు చెపితెనే ఏకపక్షంగా తీర్మాణం చేయొద్దన్నారు. తండాను యదావిధిగా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రికి తలకొరివిపెట్టిన కూతురు

*నర్సింహులపేట,డిసెంబర్ 31, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన వరదోలు సతీష్ (36) గత నాలుగు సంవత్సరాల క్రితం బార్య మృతి చెందటంతో మద్యానికి బానిసై శుక్రవారం ఉదయం మద్యం సేవించి కూలి పనికి వెల్తున్న క్రమంలో మార్గమద్యలో అంగడి ప్రాంతంలో రొడ్డుపై కండ్లు తిరిగి పడిపోవడంతో తలవెనుకబాగంనకు గాయమై రక్తస్రావం అవుతుండటంతో చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎంలో చేర్పించారు. కాగ మంగళవారం చికిత్స పొందుతూ మృతి చెందాడని మృతుని తండ్రి పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకున్నట్లు తెలిపారు. గత 8నెలల క్రితం తల్లి చనిపోగా, నేడు తండ్రికూడ మృతి చెందటంతో తలకొరివి పెడ్తు ఏడ్చుతు కూతురు వైష్ణవి కన్నీరుమున్నీరుగా విలపించడం చూసి బంధువులు ,చూపురలు తట్టుకొలేకపో యారు. 2003..04 విద్యాసంవత్సరం 10వ తరగతికి చెందిన బాల్యమిత్రులు ముందుపడి స్నేహితుని అంతిమయాత్రను నిర్వహించారు.

## కాటారం వార్త

# అన్నారం సరస్వతీ బ్యారేజ్ వద్ద నిపుణుల బృందం పరీక్షలు పూర్తి..!

**సీడబ్ల్యూపీఆర్ఎస్ నిపుణుల బృందం పరీక్షలు పూర్తి**

**భూగర్భంలోని లీకేజీలను పరీక్షించిన అధికారులు**

**ఇరిగేషన్ శాఖ అధికారులకు ఎన్డీఎస్ఏ రిపోర్టు**

*కాళేశ్వరం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ప్రాజెక్టులోని అన్నారం సరస్వతీ బ్యారేజ్ లో సీడబ్ల్యూపీఆర్ఎస్ నిపుణుల బృందం పరీక్షలు పూర్తి చేసింది. పూణేకు చెందిన సీడబ్ల్యూపీఆర్ఎస్ బృందం ధనుంజయ నాయుడు ఆధ్వర్యంలో పరీక్షలు పూర్తయ్యాయి. ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ) ఆదేశాలతో ప్యార్లల్ సీస్మిక్ వేవ్ మెథడ్ పరీక్షలను అధికారులు పూర్తి చేశారు. గతంలో రెండు సార్లు, ప్రస్తుతం ఆది, సోమవారాల్లో రెండు రోజుల పాటు పరీక్షలు నిర్వ హించారు. బ్యారేజ్ లో అప్, డౌన్ స్ట్రీమ్లలో 42 వెంట్లో కంప్యూటర్ చిత్రీకరణ ద్వారా భూగర్భంలోని లీకేజీలను అధికారులు పరీక్షించారు. బ్యారేజ్ లోని 3, 4 బ్లాకుల్లోని వెంట్ల వద్ద పరీక్షలు జరిపారు. సీడబ్ల్యూపీఆర్ఎస్ నిపుణుల బృందం ఈ రిపోర్టులను ఇరిగేషన్ శాఖ అధికారులకు అందజేస్తుందని, వారు ఎన్డీఎస్ఏకు సమర్పిస్తారని ఇంజనీర్లు తెలిపారు. ఎన్డీఎస్ఏ సూచించిన పరీక్షలను అన్నారం బ్యారేజ్ లో రూ.1.13 కోట్ల వ్యయంతో ఇరిగేషన్ శాఖ చేపట్టింది. జియోఫిజికల్ పరీక్షలు చేయాల్సి ఉంది. ఈ పరీక్షల నివేదికలు అందజేసిన తర్వాత ఎన్డీఎస్ఏ లీకేజీలపై రిటైనింగ్ వాల్ భూగర్భంలో నిర్మాణం చేపట్టనున్నారా.. లేదా గ్రౌటింగ్ తో మరమ్మతులకు ఆదేశించనున్నారా..? అనేది తెలియాల్సి ఉంది. వారి వెంట బ్యారేజ్ ఈఈ యాదగిరి, సీడబ్ల్యూపీఆర్ఎస్ బృందం సభ్యులు ప్రశాంత్, శివాంగ్, ఇరిగేషన్ శాఖ అధికారులు ఉన్నారు.

## జమిలి ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధం..!

**ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్**

*కాటారం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న జమీలి ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధమని ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షులు పీక కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ.. సోవియట్ విప్లవం పతనం ఐన తరువాత పెట్టుబడి దారీ వ్యవస్థ పుంజుకొని సామ్రాజ్య వాద దేశాలు మూడవ ప్రపంచ దేశాల సహజ వనరులు దోచుకునెందుకు యుద్ధాలను అయుద్ధంగా ఎంచుకన్నాయని అన్నారు. ఉదార వాద ఆర్థిక విధానాల వలన ప్రపంచ దేశాలు ఆర్థిక సంక్షోభం ఎదురుకుంటుందని అన్నారు. ప్రపంచ దేశాలపై అమెరికా పెత్తనం చేయిస్తుందని, అమెరికా తన ఆయుధ వ్యాపారం వృధి కొరకు దేశాల మధ్య యుద్ధాలను ప్రోత్సహిస్తుందని జమిలీ ఎన్నికల వల ఏక పార్టీ (బిజే పి)పాలన వస్తుందని, అది మనువాద హిందుత్వ సూత్రాలకు అనుగుణంగా పాలిస్తుందని, ఇది నిమ్న వర్గాల ప్రజల జీవితాలలో చిన్నాభిన్నం చేస్తుందని అన్నారు. నల్ల చట్టాలు అమలు చేస్తూ రాజ్యాంగ బద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నాయని, బీజేపీ తీరు ఎన్నికల వరకే హిందువులం, బంధువులం అని ఆ తరువాత శ్రామిక వర్గ ప్రజల మధ్య కులం, మతం అంటూ వైరుధ్యాలు సృష్టిస్తుందని పీక కిరణ్ అన్నారు.

## జయదేవ్ ఇండేన్ గ్యాస్ ఆధ్వర్యంలో ఘనంగా 9వ వార్షికోత్సవ వేడుకలు

**కేక్ కట్ చేసి తీపి పంపకాలు**

**చేసుకున్న నిర్వాహకులు**

*కాటారం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని జయదేవ్ ఇండేన్ గ్యాస్ 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నిర్వాహకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు, గ్యాస్ వినియోగదారులకు నూతన సంవత్సర 2025వ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ప్రతిఒక్కరు ప్రభుత్వం విధిస్తున్న గ్యాస్ సబ్సిడీని వినియోగించుకోవాలని కోరారు. ఎవరికైనా గ్యాస్ సబ్సిడీ పై సందేహాలు ఉంటే గ్యాస్ ఏజెన్సీ కి వచ్చి సమస్యలను నివృత్తి చేయనుకోవాలన్నారు. జయ్ దేవ్ ఇండేన్ గ్యాస్ ప్రొప్రైటర్ గుగులోత్ దేవరాజ్ నాయక్, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

**వ్యవసాయ సంచాలకులు డాక్టర్ ఎన్ రమేష్**

*చిట్యాల, డిసెంబర్ 31 ప్రభాతవార్త:*



ఫర్టిలైజర్స్ , పెస్టిసైడ్స్ డీలర్లు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేస్తామని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్ రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని పలు ఎరువుల మందుల షాపు లను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు చేసిన ప్రతి వస్తువు కు బిల్లులు ఇవ్వాలని అన్నారు. ఎరువుల బస్తాల ధరల వివరాలను నోటీసు బోర్డు పై రాసి ఉంచాలని అన్నారు. అవకతవకలకు పాల్పడే డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఇన్ ఛార్జ్ ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఏఈ వోలు ఉన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన చైతన్య విద్యార్థులు

*భూపాలపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త*




భూపాలపల్లి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు "ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్" మొదటి లెవెల్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపల్ చీరాల అనిల్ తెలిపారు. విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీయడానికి ఇటువంటి టాలెంట్ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అకాడమిక్ డీన్ స్వామి మాట్లాడుతూ ఐ. ఎన్. టి. ఎస్. ఓ లో మూడు నుండి 10వ తరగతి విద్యార్థులు గణితంలో 51 మంది, సైన్స్ లో 17 మంది, ఆంగ్లంలో 20 మంది, రీజనింగ్ లో 9 మంది, సోషల్ లో 37 మంది మొత్తంగా 134 మంది విద్యార్థులు ఫిబ్రవరి 2న 2025లో జరగబోయే రెండో లెవెల్ పరీక్షకి ఎంపికైనారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజిఎం పద్మాకర్, కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ స్వామి , ఐ ఎన్ టి ఎస్ ఓ ఒలంపియాడ్ ఇన్చార్జ్ భాస్కర్, ప్రైమరీ ఇన్చార్జి నవ్య, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

*భూపాలపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని స్థానిక రావి నారాయణరెడ్డి భవన్ లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేకును కట్ చేసి మిఠాయిలు పంచుకోవడం జరిగింది. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 2025కొత్త సంవత్సరం అందరికి మంచి జరగాలని కోరారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ వేడుకలను జనవరి 25వ తేదీన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.సిపిఐ పార్టీ పార్టీ ఆవిర్భా వేడుకలను జయప్రదం చేయాలని ప్రవీణ్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు క్యాతరాజు సతీష్,గోనెల తిరుపతి, పీక రవి, యాకుబ్ పాషా, కాంతారావు,రాజేష్,కృష్ణ, పొనగంటి లావణ్య, రజిత శ్రీలత సంధ్య వాసం రజిత తదితరులు పాల్గొన్నారు.



## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి

*టేకుమట్ల డిసెంబర్ 31 ప్రభాతవార్త :*



భారతదేశ మాజీ ప్రధానమంత్రి, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాల మరణం చెందినందుకుగాను ఐసిడిఎస్ టేకుమట్ల సెక్టార్ సూపర్వైజర్ సరోజ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ మాట్లాడుతూ భారతదేశ మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు ప్రభుత్వ హాయంలో దేశ ఆర్థిక లోటును తీర్చడం కోసం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎనలేని కృషి చేశారని, ఆయన అకాల మరణం భారతదేశానికి తీరని లోటు అని ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ అన్నారు. అంగన్వాడి టీచర్ చంద్రకళ, స్వప్న, భాగ్యలక్ష్మి, వరమాల, రమ్య,నిర్మల,విజయ, అరుణ, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## మాంజా దారంతో యువకుడికి గాయాలు

*భూపాలపల్లి క్రైమ్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:*



భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ద్విచక్ర వాహనంపై సముద్రాల అజయ్ అనే యువకుడు పని నిమిత్తం కూరగాయల మార్కెట్ సమీపంలో వెళ్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు గాలిపటం ఎగరవేస్తున్న క్రమంలో ఆ గాలిపడానికి మాంజాదారం ఉండడంతో బైక్ పై వెళుతున్న వ్యక్తికి మెడకు గాలిపటం మాంజా చుట్టుకుని మంగళవారం ఆ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు.

## విద్యార్థి పోరాటాల వేగు చుక్క ఎస్ఎఫ్ఐ

*పర్వతగిరి, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

అలుపెరుగక విద్యార్థుల సమస్యల పరిష్కారం కృషి చేసే విద్యార్థి పోరాటాల వేగు చుక్క ఎస్ఎఫ్ఐ పార్టీ అని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పర్వతగిరి మండల కేంద్రంలోని మోడల్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం, అనే లక్ష్యాలతో నిరంతరం విద్యార్థుల సమస్యల గురించి అలుపెరుగని పోరాటాలు విజయాలు సాధిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఎన్ఈపీ 2020పై ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంగా పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని, ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో ఎన్ఈపీ 2020ని తీసుకురామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిద్దు, గౌతమ్, చరణ్, విద్యార్థినీ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వయో పరిమితి దాటిన నిరుద్యోగులు

## దుర్భర సంసార జీవితాలు   నిరుద్యోగ భృతి కోసం నిరీక్షణ

*( పరకాల   ప్రభాతవార్త )*

నిరుద్యోగుల జీవితాలు దుర్భరంగా మారాయి. పూట గడవని దుస్థితిలో సంసారాన్ని నెట్టుకొస్తున్నారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ప్రచారంలో నిరుద్యోగ భృతి అందిస్తామని చెప్పడం జరిగిందని నిరుద్యోగులు వాపోతున్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ఊసే ఎత్తడం లేదు. కనీసం ఆసరాల పింఛన్ ఇస్తారనే భరోసా కూడా కనిపించడం లేదని నిరుద్యోగులు, అర్హులైన వయో పరిమితి దాటిన వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో నిరుద్యోగ భృతి అనే హామీతో నిరీక్షించారు. 1980లోనే డిగ్రీలు అందుకున్నవారు అప్పట్లో ఉద్యోగాలు ప్రకటించక పోవడంతో పరాజితులుగా మిగిలిపోయారు. వయోపరిమితి దాటింది. ఆ సమయంలో ఎలాంటి ఉద్యోగులకు నోటిఫికేషన్ లు వెలువడక పోవడంతో నిరీక్షణలో వయోపరిమితి కూడా దాటిపోయి అనర్హులుగా మారిపోయారు. ప్రస్తుతం కూలి పనులు కూడా చేసుకునే శక్తి లేక బిక్షాటనే శరణ్యమనే రీతిలో చితికి పోతున్నారు. ఎందరు చస్తే... భృతి ఇస్తారు?! ఇప్పటికీ ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. గత ప్రభుత్వం కొత్త కొత్త పథకాలతో మభ్యపెడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పబ్బం గడుపుకున్నది. ప్రస్తుతం నిరుద్యోగులు తల్లిదండ్రులకు భారమవుతున్నారు. ఆ ఉద్దేశ్యంతో యువకులు, నిరుద్యోగులు కుటుంబాలను పోషించలేకపోతున్నారు. కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే పాలకులు చోద్యం చూస్తున్నారని వారి కుటుంబీకులు చీదరించుకుంటున్నారు. ఇంకా ఎంతమంది చస్తే నిరుద్యోగ భృతి ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. నిరుద్యోగ బంధు ప్రకటించాలి పరిశ్రమలను ఆహ్వానిస్తూ ఎకరాల కొద్ది భూమిని ధారాదత్తం చేస్తూ, నిరుద్యోగుల ఉపాధి కల్పన కోసం అంటూ నమ్మించాలని చూస్తున్నారు. దీనిని నిరుద్యోగులు ఆగ్రహిస్తున్నారు. వాటిలో తమ అనుయాయులకే అవకాశాలు కల్పిస్తారని అంటున్నారు. గత ప్రభుత్వం దళిత బంధు పథకంలా నిరుద్యోగ బంధు ఏర్పాటు చేసి వారికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధిత కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి. నిరుద్యోగుల్లో కులం, మతం అనే బేధాలు ఉండకుండా ఖినిరుద్యోగిఖి అన్నదే ప్రధానాంశంగా పరిగణలోకి తీసుకోవాలని సూచిస్తున్నారు.

# ప్రభుత్వ గ్యారెంటీల కోసం నిరీక్ష!

## పింఛన్ లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు   సర్వేలతో... అందేనా?!

*( పరకాల   ప్రభాతవార్త )*

ఎన్నికలకు ముందు ప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీలలో కొన్ని అమలు అవుతున్నాయి. మిగతా వాటి కోసం ఆ గ్యారెంటీల కోసం ప్రజలు నిరీక్షిస్తున్నారు. ఆ ఆరు గ్యారెంటీలలో రూ.500లకే వంట గ్యాస్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు  (ఆధార్ కార్డుతో) ఉచిత ప్రయాణం రూ.200 యూనిట్ల కరెంట్ అమలు జరుగుతోంది. అయితే చాలామంది ప్రజలు ఆ గ్యారెంటీలలో భాగమైన కొత్త పింఛన్ లు, ఇప్పటి వరకు రేషన్ కార్డు లేని వారికి నూతనంగా ఇస్తామన్నారు. అలాగే తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న కుటుంబ మహిళలకు రూ.2500లు ఇస్తారనే హామీలతో ప్రజలు ప్రస్తుత పాలకులు పట్టం కట్టారు. ఏడాది దాటినా అవి సమగ్ర సర్వేల పేరుతో ఎంపిక జరుగడం లేదు. ప్రస్తుతం ఇంటింటి సమగ్ర సర్వే కొనసాగుతోంది. తొలుత నిరుపేద వర్గాలకు, ఇంటి నిర్మాణానికి స్థలం ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. తదుపరి నివేశన స్థలంలు లేని వారికి స్థలంలో గృహ నిర్మాణానికి నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. అలాగే రేషన్ సరుకులు పొందకుండా అర్హులైన నిరుపేదలు నూతన కార్డుల కోసం తట్లాడుతున్నారు. అంతేగాకుండా కొత్త పింఛన్ ల కోసం వేచిచూస్తున్నారు. లబ్దిదారులకు పని చేసి పెడ్తామని, వచ్చేలా చేస్తామని కొంతమంది దళారులు ఎప్పటి నుంచో వారి వెంట పడుతున్నారని సమాచారం. ప్రభుత్వ ఆరు గ్యారెంటీలతో అమలవుతున్న వాటితో పాటు మిగతా గ్యారెంటీలు కూడా  త్వరితగతిన అమలు చేయాలని నిరుపేద ప్రజలు కోరుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని పలువురు రాజకీయ విజ్ఞులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పరకాల ప్రాంతంలో అర్హులైన వారు ఎందరో ఉన్నారు. తమకు గత పాలకుల నాటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వ ప్రయోజనాలు, సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

*పరకాల డిసెంబర్ 31 (ప్రభాత వార్త )*



పరకాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు మడికొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొంది దించబడిన 2025 నూతన సంవత్సరం క్యాలెండరు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా  పరకాల పట్టణ, మండలం, నియోజకవర్గం, వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిఒక్కరూ సుఖ: సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని వేడుకుంటున్నట్టుతెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎంపీపీ ఒంటెరు రామూర్తి, స్థానిక కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, ఎన్ ఎస్ యు ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్. మడికొండ శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శివ, బొచ్చు భాస్కర్, బొచ్చు రవి, బొచ్చు జితేందర్, కందుకూరి విద్యాసాగర్, మంద సురేష్, దుప్పటి బాబురావు, ఒంటెరు వరుణ్, బొచ్చు సంపత్, మద్దెల భద్రయ్య, ఒంటెరు సాగర్, మడికొండ ప్రవీణ్, మడికొండ నవీన్, మంద ఆనంద్, మరుపట్ల మహేష్, ఒంటెరు మొగిలి,  రవి, బ్యాంకు సుధాకర్, బొచ్చు విష్ణు, బొచ్చు కిషన్, మడికొండ రాజు, బొచ్చు నాగరాజు, చేరిపెల్లి సతీష్, ఒంటెరు కిషోర్, నాగేల్లి ముత్తయ్య, సంగి పున్నం, ఒంటెరు సమ్మయ్య, మహిళలు నాగేల్లి సరోజన, మడికొండ ఓదెమ్మ, ఒంటెరు రజిత, ఒంటెరు మరియమ్మ, చుక్క భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి  పర్యటనను విజయవంతం చేయాలి

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

*పరకాల డిసెంబర్ 31( ప్రభాత వార్త )*

జనవరి 5న ఉప ముఖ్యమంత్రి  భట్టి విక్రమార్క  పర్యటనను విజయవంతం చేయాలని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.మంగళవారం ఆత్మకూరు మండలం అగ్రం పహాడ్ లోని శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దె సమీపంలో గల జి ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో పరకాల నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలోరేవూరి ప్రకాశ్ రెడ్డిపాల్గొన్నారు. అనంతరం ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్  చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..జనవరి 5 సాయంత్రం 4 గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటనను వియవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల ప్రోత్సాహంతోనే తాను పరకాలను అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ధైర్యం వస్తుందని తెలిపారు.మొగిలిచర్ల, గొర్రెకుంట,విశ్వనాథపురం లో సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు.నాయకులు కార్యకర్తలు నాయకత్వాన్ని పెంచుకోవడానికి ప్రజల్లో విశ్వాసాన్ని నమ్మకాన్ని పెంచుకోవాలన్నారు.మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్  దేశానికి తన జీవితాన్ని అంకితం చేశారని,నిబద్ధత నీతి నిజాయితీగల గొప్ప వ్యక్తి అని అన్నారు.ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసి గ్రామాలలో పేదలను ఆర్థికంగా బలపడేలా చేశారన్నారు.సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత, తదితర పథకాలను అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో అన్నదానం

*పరకాల, డిసెంబర్ 31, (ప్రభాత వార్త )*

పరకాల పట్టణ కూరగాయల మార్కెట్  మాజీ గౌరవ అధ్యక్షుడు వనం రాజేందర్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం పరకాల అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు కానుగుల గోపీనాథ్, సంఘ పురుషోత్తం, చెట్ల రజనీకాంత్, వీర్ల విజయ్, కక్కు రాజు,  కుక్కల శ్రీధర్ ,ఆకుల కుమారస్వామి, దేశపతి, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.






# వరంగల్ పార్లమెంటు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన  డాక్టర్ ఎంపీ కడియం కావ్య

*.. ప్రభాతవార్త సుబేదారి:*



వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో నూతన సంవత్సరం సుఖశా ం తులు నింపాలన్నారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశ యాలు, లక్ష్యాలతో ముం దుకు సాగాలని, అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. గతాన్ని సమీక్షించు కుని బంగారు భవిష్యత్తు నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూ తన సంవత్సరంలో ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు వెల్లి విరియాలని, ప్రతి ఒక్కరూ ఆనందకరమైన జీవితం గడపాలని కోరుకుంటున్నానన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలు నిర్దేశించుకుని, వాటిని సాధించేలా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా మరోసారి రాష్ట్ర, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# పాత్రికేయుడు బాల్నే తిలక్ బాబుకు ఘననివాళ్ళు

*శాయంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త:*



శాయంపేట మండలం నవ తెలంగాణ పాత్రికేయుడు బాల్నే తిలక్ బాబు గుండెపోటుతో హఠాన్మరణం చెందారు.కాగా దివంగత తిలక్ బాబు పార్థివ దేహానికి గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, పూర్వ అధ్యక్షులు వరంగల్ వాయిస్ డిజిటల్ ఈవెనింగ్ ఎడిషన్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి ఢీంబాయ్, టీవీ న్యూస్ ఛానల్ సీఈవో వేముల సదానందం నేత, మన తెలంగాణ స్పెషల్ కరస్పాండెంట్, టియుడబ్ల్యూ జె (ఐజేయు)జర్నలిస్ట్ హౌసింగ్, వెల్ఫేర్ రాష్ట్ర కన్వీనర్ వల్లాల వెంకటరమణ, వార్త దినపత్రిక వరంగల్ జిల్లా ప్రతినిధి చెరుకు వేణు ప్రసాద్, వన్ ఇండియా వరంగల్ జిల్లా ప్రతినిధి బండారి ప్రమోద్ కుమార్ టియుడబ్ల్యూజే(143) రాష్ట్ర నాయకుడు బి.ఆర్ లెనిన్, నవతెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ దయాసాగర్, సీనియర్ జర్నలిస్ట్ సోమ నర్సయ్య, ఐజేయు నాయకుడు మధు, గుంటి విద్యాసాగర్, తాసిల్దార్ సత్యనారాయణ, సీఐ రంజిత్ రావ్, ఎస్ఐలు పరమేశ్వర్ ,ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో కార్యాలయం ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు,  మండల మాజీ ఎంపిపి, వేజ్ బోర్డు మెంబర్ బాసాని చంద్రప్రకాష్, మాజీ ఎంపీటీసీ కొమ్ముల భాస్కర్ తదితరులు పూలు సమర్పించి నివాళులు అర్పించారు.బాల్నే తిలక్ బాబు మృతి పట్ల వారు సంతాపం తెలిపారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు

# స్థానిక ఎన్నికల్లో బిసిలకు అత్యధిక శాతం రిజర్వేషన్లు కేటాయించాలి

.అచ్చునూరి కిషన్ ముదిరాజ్.

**ములుగు, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** మెపా ములుగు జిల్లా అధ్యక్షుడు. ఈ రోజు ములుగు జిల్లా కేంద్రంలో మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొపెషినల్స్ అసోసియేషన్) జిల్లా కార్యాలయంలో....మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్ అధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ..ముఖ్య అతిథిగా మెపా జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ ముదిరాజ్ విచ్చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల ముందు కామారెడ్డి లో ప్రకటించిన బిసి డిక్లరేషన్, మేనిఫెస్టో లో తెలిపిన ప్రకారం, అలాగే కులగణన ఆధారంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిఖిలకు అత్యధికంగా రిజర్వేషన్లు కేటాయించాలని, బిసిల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీఖితోనే సాధ్యం అనే విధంగా స్థానిక రిజర్వేషన్ల కేటాయింపు జరగాలని, కామారెడ్డి బిసి డిక్లరేషన్ కు కట్టుబడి ఉండాలని, "మేము ఎంతో మాకు అంత" అనేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గుర్తెరిగి అత్యధిక శాతం రిజర్వేషన్లు బిసిలకు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది అని కిషన్ ఒక ప్రకటనలో తెలియ




జేశారు.. ఈ కార్యక్రమంలో మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు భూమ నరేష్ ముదిరాజ్, వెంకటాపుర్ మండల అధ్యక్షుడు మేకల రమేష్ ముదిరాజ్, కల్లెబోయిన కిరణ్ ముదిరాజ్, కుక్కల కౌశిక్ ముదిరాజ్, పందు ముదిరాజ్, రఘు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.




## 100 మీటర్ల రన్నింగ్ లో ఎస్కే రేష్మ ఎంపిక

*ములుగు, డిసెంబర్ 30, ప్రభాతవార్త :*



అండర్ 19 బాలికల విభాగంలో వెంకటాపూర్ మైనారిటీ కళాశాల విద్యార్థిని ఎస్కే రేష్మ ఎంపికైది. అక్టోబర్ 25 నుండి 28న హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి వరంగల్ జిల్లా శ్రీ అథ్లెటిక్స్ అండర్ 19 లో ఆమె ఎంపిక కావడం అభినందనీయం ఈనెల 30 31న జింఖానా గ్రౌండ్, హైదరాబాదులో నిర్వహించిన తృతీయ స్థానం లో నిలిచింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్ వందన మరియు పిడిటి నవ్య కళాశాల బృందం రేష్మను అవినందించారు.

## ఎన్ హెచ్ ఆర్ సి ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిగా సన్నగుండ్ల వెంకటేశ్వర్లు

**ములుగు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు అధ్యక్షతన జరిగిన జిల్లాస్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు గోగులమూడి హరికృష్ణ తదితరులు పలు నియామకాలు అందించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ కోడిపాక రవి, ములుగు మండల అధ్యక్షులు డాక్టర్ వీరమల్ల రాము, కన్నాయిగూడెం మండల అధ్యక్షులు కే. శ్యామ్, ములుగు పట్టణ అధ్యక్షురాలు ఉప్పుల కోమల, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కొడారి గణేష్ యాదవ్, గోవిందరావుపేట మండల అధికార ప్రతినిధి కొండి రమేష్ తదితరులు పాల్గొని నూతనంగా నియామకమైన సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ అవినీతి, అక్రమాలకు తావులేని సమాజం కోసం బాధ్యతగల భారత పౌరులుగా తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.




అవినీతి అంతమే తమ సంస్థ జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) పంతమని ఉద్ఘాటించారు. మంచిని పెంచుతూ, మానవత్వాన్ని పంచడమే తమ సంస్థ ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు. ప్రతి విషయంలో తమకు అండగా ఉంటూ సలహా సహకారాలు అందిస్తున్న ములుగు జిల్లా ప్రజానీకానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం తనకు సాధ్యమైనంతవరకు బాధితుల తరఫున పిలిస్తే పలుకుతానని హామీ ఇచ్చారు.

## మారేడు కొండ చెరువులో వరి నాట్లు వేస్తే కఠిన చర్యలు

ఐ బి డి పాడి రవీందర్ రెడ్డి

**ములుగు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట శివారులో ఉన్న మారేడుగొండ చెరువులో వరి నాట్లు వేస్తే కఠిన చర్యలు తప్పవని నీటిపారుదల శాఖ డిఈ పాడి రవీందర్ రెడ్డి హెచ్చరించారు. వార్త దినపత్రికలో వచ్చిన కథనంపై స్పందించి పత్రిక ప్రకటన విడుదల చేశారు. మారేడు కొండ చెరువు వర్షపాతనీటికి తెగిపోవడంతో మరమ్మతుల కు గాను టెండర్ ప్రక్రియ పూర్తయిందని త్వరలో మంత్రి సీతక్క చేత పనులు ప్రారంభించి కట్ట మరమ్మతులు చేపడుతామని ఆయన తెలిపారు. కాంట్రాక్టర్ పనుల అగ్రిమెంట్ సైతం చేసుకున్నారని ఆయన స్పష్టం చేశారు. వరినట్లు వేయడం వల్ల వచ్చే వరద నీటితో కట్ట మరమ్మతు పనులకు ఆటంకం కలుగుతుందని ఇది అర్థం చేసుకొని రైతులు వరి నాట్లు వేసి నష్టపోవద్దని ఆయన సూచించారు.

## మూఢ నమ్మకాలను రూపుమాపాలి

నదునూరి రమేష్, జన్ను రవి



**ములుగు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** భారతదేశంలో శాస్త్రీయ విద్యా విధానం ఎంత గొప్పదంటే ఈరోజు దేశంలోని ఇస్రో సాంకేతిక రాకెట్ సంస్థ స్పెండెక్స్ మిషన్ ఇన్ స్పేస్ డాకింగ్ అనే రాకెట్లను ప్రయోగించి ప్రపంచ దేశాలకు భారతదేశం యొక్క సాంకేతికతను సవాల్ విసిరింది. ములుగు జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఉత్సవంతో భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో విజయోత్సవ కేక్ కట్ చేసి బాంబులు కాల్చడం జరిగింది. భారతదేశంలోని యువత శాస్త్రీయ విధానం వైపు ఆలోచించాలని మూఢనమ్మకాలను రూపుమాపాలనే ఉద్దేశంతో ఈరోజు విజయోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జన్ను రవి భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి కన్వీనర్ నదునూరు రమేష్ కో కన్వీనర్, అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి చైర్మన్ నెమలి నర్సయ్య మాదిగ , యండి పాషా ఎక్స్ సర్పంచ్ కాసిందిపేట ఓరుగంటి అనిల్ మాదారపు రాజు అల్వాల రాజకుమార్ సామర్ల నరేష్ బొచ్చు సమ్మయ్య పులి ఎండి మోలానా రత్నం ప్రవీణ్ కలవల రవీందర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## వెంకటాపూర్ తాసిల్దారుగా గిరిబాబు

*ములుగు, డిసెంబర్ 31, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా వెంకటాపూర్ మండల తాసిల్దారుగా గిరిబాబు పదవి బాధ్యతలు చేపట్టనున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన తాసిల్దారు పదవి విరమణ పొందిన తరుణంలో సమ్మక్క సారక్క తాడువాయి మండలంలో తాసిల్దారుగా ఎంతో సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తున్న గిరిబాబును జిల్లా కలెక్టర్ వెంకటాపూర్ తాసిల్దారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో ఆయన త్వరలో వెంకటాపూర్ తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిసింది.

# మెనూ ఖచ్చితంగా పాటించాల్సిందే జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి డిసెంబర్ 31 ప్రభాతవార్త :*

మెనూ ప్రకారం,నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళ వారం భువనగిరి మండల కేంద్రంలోని రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను కలెక్టర్ సందర్శించి మధ్యాహ్న భోజన పథకంలో బాగంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనంలో నూతన మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణాలతో పాటిస్తూ విద్యార్థులకు రుచి కరమైన వంట చేయడం జరిగిందని తెలిపారు.నాణ్యమైన వంట చేసిన ఏజెన్సీ సభ్యురాలు కవితను కలెక్టర్ శాలువాతో సన్మానించారు. ప్రతి రోజూ ఇదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఏజెన్సీ సభ్యులను కోరారు.. మధ్యాహ్న భోజన పథకం కింద వంట చేస్తున్న ఏజెన్సీకి నిధులు త్వరలో మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యను ఎలా బోధిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ మీరు ఎలా చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి దశ చాలా కీలకమైందని, ఈ దశలో చదువు మీద ప్రత్యేక దృష్టి పెడితేనే భవిష్యత్ బాగుతుందని విద్యార్థులకు హితబోధ చేశారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు జి. పి. ఏలో 10/10 సాధిస్తే ఎమ్మెల్యే తో విద్యార్థుల తల్లి దండ్రుల కు సన్మానం చేస్తూ, వారి సమక్షంలో సైకిళ్ళు బహుమతిగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. పదవ తరగతి లో నూరు శాతం ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నా రు. జిల్లాను ప్రథమ స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలన్నారు.మంచిగా చదువుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందని,



ఉన్నత స్థానాలను చేరుకోవచ్చున్నారు. విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవడం వలన జ్ఞాపక శక్తి పెరుగుతుందని , దాని వలన విద్యార్థులు చదువు పట్ల ఎక్కువ శ్రద్ధ వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్య క్రమంలో ప్రధానో పాధ్యాయురాలు అండాలు , ఫుడ్ కమిటీ ఏజెన్సీ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు



## పౌరహక్కుల దినోత్సవాన్ని పట్టించుకోని మండల అధికారులు

**ఆత్మకూరు(ఎం ) డిసెంబర్ 31 ప్రభాతవార్త:** దేశంలో మానవ హక్కుల ఉల్లంఘన పెరిగిపోతుం దని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్ అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో మానవులకు రక్షణ లేదని, మానవుల హక్కులు సరైన రీతిలో అమలు కావడంలేదని, ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఐ. వెంకటేశ్వర్లు, పంచాయితీ సెంక్రెటరీ జన్ రంజన్, వీఆర్ఏ శ్రీశైలం గ్రాస్తులు మచ్చగిరి, రాజశేఖర్, కోల మల్లయ్య, బట్టు యాదయ్య, బట్టు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర సందర్భంగా ఆదివాసీ బిడ్డలకు నూతన వస్త్రాలు పాదరక్షలు పంపిణీ

ఎస్సై తాజుద్దీన్.

*ఏటూరునాగారం రూరల్, డిసెంబర్ 31(ప్రభాతవార్త).*



గ్రామీణ ప్రాంత అడవి బిడ్డలకు మంగళవారం ఏటూరునాగారం మండలంలోని కొమరం భీమ్ నగర్ ఆదివాసీ గుత్తి కోయ అడవి బిడ్డలకు ములుగు ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు, ఏటూరు నాగారం ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ సూచనల మేరకు సిఐ అనుముల శ్రీనివాస్ నేతృత్వంలో ఎస్సై ఏటూరునాగారం తాజాద్దీన్ 2024 జ్ఞాపకాలను వదిలి 2025 నూతన సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంలో ఆదివాసీ గుత్తి కోయ అడవి బిడ్డల జీవితాలలో నూతన వెలుగులు విరజిల్లాలని నూతన సంవత్సరంలో వారికి వారి కుటుంబ సభ్యులందరికీ శుభం కలగాలని కోరుతూ గుత్తి కోయ కుటుంబాలకు నూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకొని నూతన వస్త్రాలు, పాదరక్షలు పంపిణీ చేశారు. గతాన్ని మర్చిపోయి నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తులకు సహకరించకూడదని వారికి ఆశ్రయం కల్పించకూడదని. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన సహకరించిన చూస్తూ ఊరుకునేది లేదని చర్యలు తీసుకుంటామని తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలిపారు. గూడాలలోకి అనుమానస్పదంగా కొత్త వ్యక్తులు సంచరించి నట్లయితే తమకు సమాచారం అందించాలని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా. గొడవలు అల్లర్లు సృష్టించకుండా శాంతియుత వాతావరణం లో నూతన సంవత్సరం వేడుకలు జరుపు కోవాలని పిలుపునిచ్చారు. రాత్రి 12 తర్వాత రోడ్లపై మద్యం సేవించి సంచరించిన డీజేలు అల్లర్లు గొడవలు సృష్టించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్పీఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగల రాకెట్టు...గుట్టురట్టు

.సి సి కెమెరాల నిఘునీడలో చోరీలకు అడ్డుకట్ట

..పోలీసులకు పట్టు పడిన దొంగల ముఠా

..విచారిస్తున్నపోలీసులు,,

మందమర్రీ గవెలుగులోకి ..

ప్రతీ ఆదివారం చోరీకి పాల్పడేదని భక్తులు ఆరోపన

**తాడ్వాయి ప్రభాతవార్త (డిశంబర్ 31)** దొంగలముఠా గుట్టు రట్టయిన విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులకు పట్టు బడటంతో దొంగతనాలకు పాల్పడిన ఉదంతం భయటపడింది. వివరాల్లోకి వెల్లితె మేడారంలో భక్తుల రద్దీ బాగా ఉంట్టుంది. ఈవిషయాన్ని తెల్సుకున్న కొందరు వ్యక్తులు మేడారానికి వచ్చి ఎవరికి తెలియకుండా అడ్డావేసిన ఒక ఇద్దరు మాత్రమే చోరీలకు పాల్పాడేందుకు ప్రయత్నించేది. మినిజాతర సమీపిస్తుంది ఈక్రమంలొ తెలంగాణా జిల్లాలేకాకుండా పొరుగురాష్టాలనుంచి వాహనాలలో వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు.గద్దెలపై భక్తులు రద్దీఉంది ఈవిషయాన్ని గమ నించిన దొంగలు ముగ్గురు గద్దెలకు చేరుకుని గొలుసులు,, పర్సులు చోరీలకుపాల్పడేది. భక్తులు ఈవిషయంపై గొడవచేశారు. గద్దెలపై సి,సి,కెమెరాలు పనిచేయడం లేదని భక్తులుఆరోపించడంతొ ఎండొమెంట్ అదికారులు సి,సి కెమెరాలను ఈనెల 22 న గద్దెల పైపెట్టారు. మరుసటి రోజె ముగ్గురు వ్యక్తులు గద్దెలపై చోరీలకు పాల్పడ్డారు. సి,సి కెమెరాల ఆదారంగా పోలీసులు రంగప్రవేశం చేసి ఇద్దరిని సోమవారం పట్టుకున్నారు. వీళ్లద్వార మేడారంలో మకాంవేసి ఉన్నమరొక నలుగురి అచూకి వెల్లడి ఆయింది. వాల్లనికూడ పోలీసులు పట్టుకున్నారు. చోరీలకుపాల్పడె ఉదంతం పై విచారణ చేస్తున్నారు.ఎండొమెంట్ అధికారులు ముగ్గురు లేక నలుగురు గద్దెలవద్ద ఉంటున్నారు. గద్దెలవెనుక గల నిఘునేత్రం ద్వారగద్దెలపై జరిగే సన్నివేశాన్ని గుర్తించుతున్నారు. పక్కనె గల పోలీసు స్టేషన్ లొ తెలుపుతున్నారు. ఎండొమెంట్ అధికారులు అప్రమత్త మయ్యారు. పోలీసులకు పట్టుబడిన ఆరుగురు దొంగలనుంచి విషయాలను రాబట్టుతున్నట్లు తెల్సింది. దొంగలనుంచి ఆశక్తికరమైన విషయాలు తెలిపినట్లు, ఎన్నిరోజుల నుంచి చోరిలకు పాల్పడుతున్నారో కాని సి,సి కెమెరాలొ చిక్కకపోతె మాత్రంపట్టు బడకపోవును




## రాంనగర్ ఓడ బలిజ సేవా సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

*ఏటూరునాగారం రూరల్, డిసెంబర్ 31(ప్రభాతవార్త).*



తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తోట ప్రశాంత్ ఆధ్వర్యంలో "ఓడ బలిజ సేవా సంఘం" రాంనగర్ గ్రామ కమిటీ పెద్దల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. గ్రామ అధ్యక్షులు గార శ్రీను, ఉపాధ్యక్షులు బద్ది రామారావు, గౌరవ అధ్యక్షులు గగ్గూరి మొలిస్, కార్యదర్శి గారపు రాంబాబు, కోశాధికారి గార శశి కుమార్, ముఖ్య సలహాదారి బొల్లె పెద్దన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బద్ది మహేందర్, గౌరవ ప్రధాన ముఖ్య సలహాదారి బొల్లె గాలిబు, కార్యవర్గ సభ్యులు తోట మల్లయ్య, గార లచ్చన్న, గగ్గూరి నరసింహారావు, అల్లి స్వామి, గార కృష్ణ, గార చిట్టిబాబు లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గార శ్రీను మాట్లా డుతూ, సంఘ నాయకులు సభ్యులు నా మీద నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకోవడం పట్ల సంఘ అభివృధికి సాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలోకుల పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలి

కలెక్టర్ హనుమంతరావు



**బీబీనగర్ డిసెంబర్ 31, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు లేకుండా యాప్ లో వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణంగా పరిశీలించి దరఖాస్తుదారుల వివరాలను ప్రభుత్వానికి అందించాలన్నారు. పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. సర్వేను పారదర్శకంగా చేయాలని సూచించారు. సర్వేపై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని ప్రజలు సైతం అవసరమైన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకుని సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్లతో సహకరించాలని సూచించారు. ప్రతిరోజు నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఎన్ని మారేటర్లు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు సర్వే పూర్తి చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీకేంద్రాలతోనె పిల్ల లకు అక్షరజ్ఞానం

బాద్యతగ అంగన్ వాడి కేంద్రా లు నిర్వహించాలి

కాటాపురం సెక్టారు సమావేశం నిర్వహన

సెక్టార్ మీటింగుల ద్వారనె విషయాలు తెలిసేది

**తాడ్వాయి ప్రభాతవార్త(డిశంబర్ 31)** అంగన్ వాడీకేంద్రాలతోనె పిల్లలకు



అక్షర జ్ఞానం కలుగును అందరుబాధ్యగ పనిచేసినట్లయితె కేంద్రాలలో విద్యకు చేందిన విషయాలె కాకుండా సామాజికపరమైన విషయాలు కూడతెలిసె అవకాశం ఉందని సూఫర్ వైజర్ పి రజిత సూచించారు. మండలంలోని కాటాపురం లోని ఎస్సీ కాలనీలోగల సమ్మక్క టీచర్ నిర్వహిస్తున్న కేంద్రంలొ ఈసెక్టారు మీటింగ్ నిల్వహించారు. ఈగ్రామంలోని వివిధకేంద్రాలలో ఈఆరు నెలలో జరిగిన విద్యావిషయాలని, కేంద్రాలవారిగ వివిరించడం జరిగింది. పలు విషయాలు వెల్లడి అవుతాయని తెలిపారు. ఒకరిద్వార మరొకరు నేర్చుకోవలసిన విషయాలు చాలాఉంటాయన్నారు. విల్లలకు నేర్పే విద్యా సూచకాలు తెలుస్తాయన్నారు. అంగన్ వాడీ టీచర్లు పనితనంలో ప్రతిభను కనబరిచి పాఠ్యాంశాలను నేర్పినట్లయితె, పిల్లలుపై తరగతులకు వెల్లితె ప్రాథమిక పాఠశాలల్లోను విద్యావంతులుగ ఎదుగుతారన్నారు. మీరుఎలాగైతె అర్హతనుబట్టి అయానుంచి అంగన్ వాడీ టేచర్ గ ఆపైసూఫర్ వైజర్లుగ పదోన్నతులు ప్రతిభతోనె వెల్లడం జరుగుతుంది. ఈకార్యక్రమంలొ సరిత, శ్రీకళ, నిర్మల, వెంకటలక్ష్మి,,నాగమణి,,రమ,లక్ష్మిహాజరయ్యారు.

## ట్రస్మ అధ్యక్షుడు మధుసూదన్ ఘనంగా సన్మానం

*బీబీనగర్ డిసెంబర్ 31, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో మంగళవారం ఇటీవల ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన ఎస్ మధుసూదన్ ను ఘనంగా సన్మానించారు. శాలువతో సత్కరించి మెమొంటో ను అందజేశారు. ఈ కార్యక్రమంలో హారిక హై స్కూల్ కరస్పాండెంట్ ఈదర శ్రీనివాస్ రెడ్డి, సాయి సంతోష్ హై స్కూల్ కరస్పాండెంట్ ఈసారపు అచ్చయ్య గౌడ్, ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ , వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్ , అనురాధ, హసీనా బేగం, భవాని, ఫ్లోరెన్స్, కవిత,లక్ష్మీ సుధా, హైమావతి,భవ్య లావణ్య, ఈ లావణ్య, మోనిక, అశ్విని, సునీత, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

*వలిగొండ డిసెంబర్ 31 ప్రభాతవార్త :*

ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యమైన సరుకులచే భోజనాన్ని వండి విద్యార్థులకు వడ్డించాలని ఎంపీఓ కేదారేశ్వర అన్నారు. మంగళవారం మండలంలోని సంగం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వంటగదిని, పరిసర ప్రాంతాలను, మధ్యాహ్న భోజనానికి ఉపయోగిస్తున్న కూరగాయలు, బియ్యాన్ని, పప్పులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు



# గ్రామాన్ని విలీనం చేయాలని ఒకరు... చేయెద్దని మరొకరు..

**-గ్రామ సభలో నెలకొన్న గందరగోళం**

**-పోలీసుల జోక్యంతో సర్దుమనిగిన వివాదం**

*చెన్నారావుపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పడిన గ్రామాన్ని తిరిగి పూర్వపు గ్రామంలో విలీనం చేయాలని ఒకరు... చేయెద్దని మరొకరు రెడు



వర్గాలుగా విడిపోగా గ్రామ సభలో గందరగోళ పరిస్థితులు నెలకొన్న సంఘటన మండలంలో మంగళవారం నెలకొంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గిరిజనతండాలు గ్రామపంచాయతీలుగా ఏర్పాటులో భాగంగా అమీనాబాద్ గ్రామం నుండి పత్తినాయక్‌తండా నూతన గ్రామపంచాయతీగా ఏర్పడింది. కాగా చిన్న గ్రామపంచాయతీలతో ఖర్చు అధికం తప్పా అభివృద్ధి లేదని, అంతేగాక రాజకీయ వైషమ్యాలు పెరిగాయని తిరిగి ఉమ్మడి గ్రామపంచాయతీలోనే కొనసాగుతామంటూ పత్తినాయక్‌తండాకు చెందిన కొంత మంది వరంగల్‌లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో



గ్రీవెన్స్ సెల్‌లో వినతిపత్రం అందించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు విలీన ప్రక్రియ చేపట్టాలని పేర్కొన్నారు. దీంతో గ్రామ ప్రత్యేకాధికారి సురేష్, పంచాయతీ కార్యదర్శి నిట్టుల ఆధ్వర్యంలో ముందుగా పత్తినాయక్‌తండాలో గ్రామసభ నిర్వహించారు.

**-విలీనం చేయెద్దంటూ నినాదాలు...**

కాగా తాము అమీనాబాద్‌లో కలువమని ప్రత్యేక గ్రామపంచాయతీగానే కొనసాగుతామంటూ గ్రామ సభలో పలువురు యువకులు, గిరిజనులు నినాదాలు చేశారు. ప్రజల వద్దకే పాలన, ప్రభుత్వ ఫలాలు గిరిజన తండాలో జరుగాలని గత ప్రభుత్వం తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిందని అలాంటిది ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీలను విలీనం పేరుతో చిన్నా బిన్నం చేస్తుందన్నారు. దీనిని తాము వ్యతిరేకిస్తున్నామని వారు పేర్కొన్నారు.

**-విలీనం చేయాలంటూ మద్దతు....**

కాగా ఇదేతండాలో కొంత మంది తమ గ్రామాన్ని అమీనాబాద్‌లోనే విలీనం చేయాలంటూ మద్దతు తెలిపారు. అలాగే అమీనాబాలో జరిగిన గ్రామ సభల్లో కొంత మంది విలీనానికి వ్యతిరేకంగా అభిప్రాయాన్ని చెప్పగా ఎక్కువ మంది విలీనానికే మొగ్గు చూపారు.

**-పోలిసుల జోక్యం...**

కాగా పత్తినాయక్ తండాలో గ్రామ సభ గందరగోళంతో పోలీసు యంత్రాం గం అప్రమత్త మయ్యారు. దుగ్గొండి



సీఐ సాయిరమణ, ఎస్ఐలు రాజేష్‌రెడ్డి, మహేందర్‌లు సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే శాంతియుతంగా పరిష్కరించుకోవాలి తప్పా ఇలాంటి తగాదాలకు దిగడం సరికాదన్నారు. నిబంధనలు అతిక్రమించి శాంతిభద్రతలకు ఆటంకం కలిగించవద్దన్నారు. పోలీసుల జోక్యంతో వివాదం ముగియగా గ్రామ సభలు పూర్తయినట్లు పూర్తిచేసి అధికారులు వెళ్లిపోయారు. అలాగే బాపునగర్ గ్రామంలో మరికొన్ని గ్రామాల విలీనానికి స్థానికులు వ్యతిరేకించారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ఎన్నికల హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చాలి

*నర్సంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం మండల పార్టీ ముఖ్య నాయకుల సమావేశం రాజపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా ప్రతి నిరుపేదకు సంవత్సరానికి రూ.12వేలు ఇస్తామని, చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయిన కూడా 12 వేలు ఇవ్వకుండా నిరుపేదలను మోసం చేసిందన్నారు. ఉపముఖ్యమంత్రి ఈ నెల 28 మొదటి విడత 6వేలు ఇస్తాం తరువాత మళ్లీ ఆరువేలు ఇస్తామని చెప్పి మాట తప్పారని పేర్కొన్నారు. మళ్లీ ప్రభుత్వం ఇప్పుడు మాట మార్చి ఉపాధిహామి పథకంలో 100 రోజుల పని పూర్తి చేసిన వారికి ఈ పథకం ఇస్తామని మళ్లీ మాట మార్చుతుందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే గ్రామ సభల ద్వారా నిరుపేదలకు ఎంపిక చేసిన సంవత్సరానికి 12వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరాములు, మోతె జైపాల్‌రెడ్డి, కొమల్ల గోపాల్‌రెడ్డి, మోతే పద్మనాభరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మంచిక నర్సయ్య, మోటూరి రవి, కొడారి రవి, భూక్య వీరన్న, కడారి కుమారస్వామి, జర్పుల వీరన్న, కందుల రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీతో వృదాగా రోడ్లపై ప్రవహిస్తున్న నీరు

*నర్సంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రజలకు నీటి పంపిణీ కోసం వేసిన మిషన్‌భగీరథ పైప్ లైన్లు పలిగిపోవ డంతో నర్సంపేట మండలం మాధన్నపేట గ్రామంలో రోడ్లపై నీరు వృదాగా ప్రవహిస్తూ ఉండడంతో ప్రజలకు అసౌకర్యంగా మారిందని ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ సభ్యుడు కొత్తకొండ రాజమౌళి ఆరోపించారు. మాదన్నపేట గ్రామంలో లీకేజీ వల్ల వృదాగా పోతున్న నీటిని నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ పైప్‌లైన్లు లీకేజీ అయినా కూడా అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని, నీరు వృదాగా పోతున్న కూడా పట్టించుకోవడం లేదన్నారు. కోట్లాది రూపాయల ప్రజాదనం దుర్వినియోగం అయిందని ఆ భారం నేడు ప్రజలకు పండిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వైపు నీటి వనరులు తగ్గుతున్న క్రమంలో ఉన్న నీటిని కాపాడే ప్రయత్నం అధికారులు చేయకపోవడం శోచనీయమన్నారు. పైప్‌లైన్లో లీకేజీని అరికట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన కోరారు. మాదన్నపేట మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య, కేశెట్టి సూరయ్య పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలి

*దుగ్గొండి, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహాల సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఎంపిడివో డా.లెక్కల అరుందతి అన్నారు. మండలంలోని మందపల్లి గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న ఇందిరమ్మ గృహ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి సమాచారం సేకరించాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి పూర్తి స్థాయిలో సమాచారం తీసుకోవాలన్నారు. తప్పులు లేకుండా సమాచారం తసుకొని కంప్యూటర్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మోకుదెబ్బ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

*నర్సంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



పట్టణంలోని సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం వద్ద గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నూతన సంవత్సర 2025 క్యాలెండర్‌ను మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ మంగళశారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల ఐక్యత కోసం మోకుదెబ్బ సంఘం కృషి చేస్తుందన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆర్థిక, రాజకీయంగా గౌడలు ఎదిగేందుకు పాటుపడుతుందని ఆయన పేర్కొన్నారు. రాభోయే స్థానిక సంస్థలలో గౌడ కులస్తులు పోటీ చేసి తమ సత్తా చాటాలని రమేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సోల్తీ సారయ్యగౌడ్, మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గొడిశాల సదానందంగౌడ్, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్ జిల్లాల అధ్యక్షులు గోపగాని వెంకట్‌గౌడ్, తోటకూరి రాందాస్‌గౌడ్, మంజుల రాజేందర్‌గౌడ్, రాష్ట్ర నాయకులు రామగోని సుధాకర్‌గౌడ్, శీలం వీరన్నగౌడ్, మద్దెల సాంబయ్యగౌడ్, మచ్చిక రాజుగౌడ్, గడ్డం శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బోడిగే మల్లేషంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరిముడికి శబరిమలకు అయ్యప్ప స్వాముల

*ఖానాపురం డిసెంబర్ 31, ప్రభాతవార్త*



అయ్యప్ప మాలాదార స్వాములు 41 రోజులు మండల దీక్షలో పాల్గొని నియమ నిష్టలతో మణికంఠుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళవారం మండల కేంద్రంలోని కోదండరామస్వామి ఆలయంలో అర్చకుడు శివప్రసాద్ శాస్త్రీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఇరుముళ్లను కట్టుకొని ఊరేగింపుగా శమరిమలకు బయల్దేరారు. గురుస్వామి కుమారస్వామి, కోటి, యుగేందర్, రాజు, కన్నె స్వాములు తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు.

## గ్రామాలలో విలీనం చేసే విధానాన్ని తక్షణమే విరమించుకోవాలి

*నర్సంపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నర్సంపేట నియోజకవర్గంలోని లంబాడి తండాలను గ్రామాలలో విలీనం చేసే విధానాన్ని తక్షణమే విరమించుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్ అన్నారు. లంబాడీల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాలుగా 500 జనాభా గల లంబాడి డిరిజన తండాలను గతంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం లంబాడీ హక్కుల పోరాట సమితి చేసే పోరాటంలో నిజాయితీ ఉన్నది న్యాయం ఉన్నది అని గుర్తించి తెలంగాణ రాష్ట్రంలో 3760 తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించడం జరిగిందని, తద్వారా తెలంగాణ రాష్ట్రంలో అనేక మంది లంబాడి గిరిజన యువతీ యువకులకు రాజకీయ అవకాశం కల్పించిందన్నారు. తండాలు ఆత్మగౌరవంతో ఎదగాలని, గ్రామాలకు దీటుగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో చేసిన తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. వెంటనే విలీనం చేసే విధానాన్ని విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూక్య జగన్‌నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి జాటోతు బీమ్లానాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి నర్సంపేట మండల అధ్యక్షులు జాటోతు తిరుపతినాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య వెంకన్న, దారావత్ సుభాష్, భూక్య వెంకన్న, చాందావత్ వెంకన్న, బోడ మురళినాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఎగుమతులకు అనుకూలమైన పంటలు పండించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

*వరంగల్ కలెక్టరేట్ ప్రభాతవార్త :*

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిఎం ఇండస్ట్రియల్ సల్మాన్ రాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఎగుమతి ప్రోత్సాహక కమిటీ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కమిటీ సవేశంలో హైదరాబాదు నుండి రీజినల్ అథారిటీ డైరెక్టర్ ఆఫ్ జనరల్ ఫారెన్ ట్రేడర్స్ శైలజ, మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ డిపార్ట్మెంట్ నుండి శ్రీనివాసరావు, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్పోర్టర్స్ ఆఫ్ ఆర్గనైజేషన్ నుండి కులకర్ణి లు పాల్గొన్న జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, కాటన్




సెక్షన్ సెక్రటరీ నాగభూషణ్ , మిరప ఎగుమతి వ్యాపారి సదానందం ఆయా సంబంధిత శాఖల అధికారులు పాల్గొని జిల్లాలో ఫోరెన్ కంట్రీలకు ఎగుమతి చేయుటకు అనువైన పంటల సాగు చేసే విధానాల పైన సమీక్షించనైనది. ఈ సమీక్షలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎగుమతులకు అనుకూలమైన పంటలు మిరప,కాటన్, మామిడి , తదితర పంటలు పండించుటలో కమిటీలు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించుటకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎగుమతి చేయుటకు అనువైన పంటలు వేసేందుకు రైతులకు అవగాహన కల్పించి ఎగుమతులను పెంచాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీతలక్ష్మి, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, నాబార్డ్ డిడి యం రవి, , ఎడిటెక్స్ బైల్ తదితరులు పాల్గొన్నారు.




## ఏపీవో జిల్లా కమిటీ ఎన్నిక

*భీమదేవరపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త:*



హనుమకొండ జిల్లా ఏపీఓల కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం రోజున హన్మకొండ డిఆర్డిఏ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఏపీవో ల గతకమిటీ వ్యక్తిగత కారణాలచే రాజీనామా చేయగా నూతన కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షునిగా పెరమండ్ల కుమారస్వామి (భీమదేవరపల్లి) ,వర్కింగ్ ప్రెసిడెంట్ గా నక్క కుమారస్వామి (ఐనవోలు), ప్రధాన కార్యదర్శిగా కీర్తి అనిత (శాయంపేట), మార్కు సంపత్ (ధర్మసాగర్), సహాయ కార్యదర్శిగా కలకట్ల విజయలక్ష్మి (హసన్పర్తి), కమిటీ సభ్యులుగా మూర్తి ఇందిరా, కె విజయ, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భీమదేవరపల్లి మండలం నుండి అధ్యక్షునిగా ఎన్నికైన పెరమండ్ల కుమారస్వామిని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు తో పాటు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*భీమదేవరపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త:*

ముత్తారం గ్రామ శివారు హవ్వల్దారి పల్లె దగ్గర రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం అర్ధరాత్రి వంగర గ్రామానికి చెందిన మామిడాల శ్రావణ్ కుమార్ (44) మతిస్థిమితం కోల్పోయి రోడ్డుపై తిరుగుతూ ముల్కనూర్ వైపుకు నడుచుకుంటూ వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు కాగా 108 లో ఎంజిఎంకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. మృతుడు భార్య మామిడాల రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## క్లినికల్ ఏస్టాబ్లిష్ మెంట్ కమిటీ సమావేశం

## ప్రైవేటు క్లినిక్స్ నియమ నిబంధనలు పాటించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

*ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*




జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన క్లినికల్ ఏస్టాబ్లిష్ మెంట్ కమిటీ మీటింగ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సాంబశివరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కమిటీ సమావేశాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని సమీక్ష నిర్వహించనైనది. ఈ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అనుసరించి జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల రెన్యువల్ తోపాటు కొత్త గా రిజిస్ట్రేషన్ చెయడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నియమ నిబంధనలు పాటిస్తూ నిర్వహించాలని ప్రైవేటు క్లినిక్స్ యాజమాన్యానికి సూచించాలని ,యాక్ట్ ను అతిక్రమించినట్లు అయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కమిటీ సభ్యులనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి రవీందర్, డిఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా ఫైర్ ఆఫీసర్ జి డబ్ల్యు ఎం సి, శంకర్ లింగం, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ కె నాగార్జున రెడ్డి,తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గిరిజన చట్టాల అమలు తీరుపై సన్నాహక సమావేశం

*గూడూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన చట్టాల అమలు తీరుపై జనవరి 3న గూడూరులో జిల్లా సన్నాహక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ అన్నారు. గూడూరులో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ మండలాల్లో 1/59, 1/70, పెసా చట్టాలను పకడ్బందీగా అమలు చేసే విషయంతో పాటు జిఒ నం.3 చట్టరూపం అమలుపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపకల్పన చేసేందుకు సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గూడూరు మండలంలోని గిరిజన గ్రామాలను షెడ్యూల్ ప్రాంతాల జాబితా నుండి తొలగించేందుకు కొంతమంది చేస్తున్న ప్రయత్నం సందర్భంగా ఏజెన్సీ గ్రామాల రక్షణ కోసం సన్నాహక సభలో చేపట్టనున్న చర్యల గురించి చర్చించడం జరుగుతుందని అన్నారు. ఈ సన్నాహక సమావేశానికి ఆదివాసీ గ్రామాల పెసా మొబలైజర్లు, కమిటీ ప్రతినిధులు, దొర, పటేల్ లతో పాటు వివిధ రాజకీయ పార్టీల్లో కొనసాగుతున్న ఆదివాసీలందరు హాజరు కావాలని సుధాకర్ కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావుతో పాటు జిల్లా ప్రతినిధులు కొటెం ముఖర్జీ, బొల్లి సారయ్య, తాటి సునిల్ పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

*పరకాల డిసెంబర్ 31( ప్రభాత వార్త )*



జనవరి 5న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటనను విజయవంతం చేయాలని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.మంగళవారం ఆత్మకూరు మండలం అగ్రం పహాడ్ లోని శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దె సమీపంలో గల జి ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో పరకాల నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలోరేవూరి ప్రకాశ్ రెడ్డిపాల్గొన్నారు. అనంతరం ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..జనవరి 5 సాయంత్రం 4 గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటనను వియవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల ప్రోత్సాహంతోనే తాను పరకాలను అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ధైర్యం వస్తుందని తెలిపారు.మొగిలిచర్ల, గొర్రెకుంట,విశ్వనాధపురం లో సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు.నాయకులు కార్యకర్తలు నాయకత్వాన్ని పెంచుకోవడానికి ప్రజల్లో విశ్వాసాన్ని నమ్మకాన్ని పెంచుకోవాలన్నారు.మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి తన జీవితాన్ని అంకితం చేశారని,నిబద్ధత నీతి నిజాయితీగల గొప్ప వ్యక్తి అని అన్నారు.ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసి గ్రామాలలో పేదలను ఆర్థికంగా బలపడేలా చేశారన్నారు.సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత, తదితర పథకాలను అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కలెక్టర్ ప్రావిణ్య

*ప్రభాతవార్త సుబేదారి:*

నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.అన్ని తరగతుల విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలని, నూతన సంవత్సరంలో మరింత అభివృద్ధి సాధించాలని చెప్పారు. రానున్న కొత్త సంవత్సరం 2025 లో హనుమకొండ జిల్లాను ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు అందరి సహకారంతో మరింత ముందుకు తీసుకు వెళ్ళేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. అభివృద్ధిలో జిల్లా ప్రజలందరూ సహకారమందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## మన్మోహన్ కు యూత్ కాంగ్రెస్ నేత నివాళులు

*భీమదేవరపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త:*




మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి రాజు అశ్రు నివాళులు అర్పించారు. మంగళవారం రోజున హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి రాజు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులను మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం గాంధీభవంలోని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి అశ్రు నివాళులు అర్పించారు

## ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

*డిసెంబర్ 31, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*



జిల్లా అభివృద్ధిలో భాగంగా 2024 మిగిల్చిన మధురస్మృతులు విజయాలను గుర్తుచేసుకుంటూ, వాటి కోసం కష్టించిన వారందరికీ కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కొత్త సంవత్సరం 2025 లో, ప్రజలందరికి సుఖ సంతోషాలు కలగాలని, చేపట్టిన పనులన్నీ నిర్విఘ్నంగా విజయవంతం కావాలని, వరంగల్ జిల్లా అభివృద్ధిలో పోటీపడుతూ మరిన్ని విజయాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# జిల్లాను సమగ్రాభివృద్ధి పరచాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

*జనగామ, డిసెంబరు 31 (ప్రభాతవార్త) :*

జనగామ జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు గాను ప్రభుత్వం చర్యలుచేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. మంగళవారం జనగామ జిల్లా సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు, ఐద్వాజిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శేఖర్, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్యలతో కలిసి సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలముందు ఇచ్చిన హామీల



మేరకు ఆరుగ్యారంటీలను అమలు చేయాలని, జిల్లాను అన్నిరంగాల్లో సమగ్ర అభివృద్ధిపర్చాలని కోరారు. జిల్లావ్యాప్తంగా ఉన్న బెల్టుషాపులను అరికట్టాలని, అదేవిధంగా మహిళలపై అణచివేతపై ఉక్కుపాదం మోపాలన్నారు. అదేవిధంగా దళిత, గిరిజనుల సమస్యలు, మైనార్టీల సమస్యలను పరిష్కరించాలని, రైతాంగం సమస్యలు పరిష్కరించి వారికి రుణాలు అందించాలన్నారు. జిల్లాలో వృత్తిదారుల సమస్యలు పరిష్కరించి వారికి అవసరమైన సదుపాయాలు అందే విధంగా చొరవచూపాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చి భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి నిరుద్యోగులకు ప్రభుత్వం ఉపాధి కల్పిస్తూ యువకులను సరైన మార్గంలో నడిచేలా కృషిచేయాలని తెలిపారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పీడీ మత్రునాయక్

*జనగామ టౌన్, డిసెంబరు 31 (ప్రభాతవార్త) :*



హైదరాబాద్ జీహెచ్ఎంసీలో పనిచేసిన గృహనిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) ఏ.మత్రునాయక్ పదోన్నతిపై జనగామ జిల్లాకు వచ్చారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పీడీ మత్రునాయక్ మంగళవారం జిల్లాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

# తాడుతో చేతులను బంధించుకొని సమగ్రశిక్ష ఉద్యోగుల వినూత్ననిరసన

*జనగామ టౌన్, డిసెంబరు 31 (ప్రభాతవార్త) :*



విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్‌లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులు రోజురోజుకు వినూత్న పద్ధతుల్లో తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా మంగళవారం 22వ రోజున జనగామ జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ పక్కన ఏర్పాటు చేసిన సమ్మెదీక్షా శిబిరంవద్ద విధులు బహిష్కరించిన ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వారంతా కూడా చేతులను తాడుతో బంధించుకొని నిరసన తెలియచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు విద్యాశాఖ సమగ్ర శిక్ష అబియాన్‌లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తానని హామీఇచ్చి నేటివరకు పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా ఎన్నికల ముందు ఇచ్చినహామీ మేరకు రెగ్యులరైజ్ చేసి పేస్కేల్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో నిరవధిక సమ్మెకు వెళ్లుతామని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు తాడూరి రమేష్, బైరగోని దయాకర్‌గౌడ్, గోలి రవీందర్‌రెడ్డి, దిలీప్‌కుమార్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ డి.రాణి, అన్నపూర్ణ, రాధికతోపాటు జిల్లా సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేసే కాంట్రాక్టు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పారాక్రీడలకు తరలిన క్రీడాకారులు

*జనగామ టౌన్, డిసెంబరు 31 (ప్రభాతవార్త) :*



సీఎంకప్ 2024 టోర్నమెంట్‌లో భాగంగా హైదరాబాదులోని గచ్చిబౌలిలోగల జీఎంసీబీ స్పోర్ట్స్ స్టేడియంలో 2025, జనవరి 1, 2వ తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహించే రాష్ట్ర స్థాయి పారా క్రీడలకు జిల్లా నుంచి ఎంపికైన 24మంది దివ్యాంగ క్రీడాకారులను జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం నుంచి క్రీడలశాఖ అధికారి వెంకటరెడ్డి పచ్చజెండా ఊపి తరలించారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగ క్రీడాకారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గడ్డివాము దగ్ధం

*బచ్చన్నపేట, డిసెంబరు 31 (ప్రభాతవార్త) :*

ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన సంఘటన మంగళవారం తరిగొప్పుల మండలంలో చోటుచేసుకుంది. బాధితరైతు తెలిపిన వివరాల ప్రకారం తరిగొప్పుల గ్రామానికి చెందిన మెరుగు శ్రీనివాస్ రోజువారిగానే మంగళవారం మధ్యాహ్నం గేదెకు నీళ్లుపెట్టేందుకు పొలంవద్దకు వెళ్లగా గడ్డివాము దగ్ధమైంది. 200గడ్డి కట్టలను పశువుల మేతకోసం కొనుగోలు చేశానని, గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారని, రూ.30వేల నష్టం వాటిల్లిందని రైతు శ్రీనివాస్ బోరున విలపించాడు. బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని తోటి రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసలు

*జనగామ టౌన్, డిసెంబరు 31 (ప్రభాతవార్త) :*

రీజినల్‌స్థాయిలో జనగామ డిపోనుంచి ప్రగతిచక్ర అవార్డులు పొందిన నలుగురు ఉత్తమ ఉద్యోగులను, డిపోలో వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను ప్రశంసించినట్లు డిపో మేనేజర్ ఎస్.స్వాతి తెలిపారు. నవంబర్ 2024నెలలో జనగామడిపోలో వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనపరచిన ఉద్యోగులను ప్రగతిచక్ర అవార్డులకు ఎంపిక చేయటం జరిగిందని, ఎంపికైన వారికి జనగామ డిపోమేనేజర్ ఎస్.స్వాతి ఈపీకే సాధించిన ముగ్గురు టిమ్ డ్రైవర్లకు, ఏడుగురు కండక్టర్లకు, ఇంధన పొదుపు చేసిన 10మంది డ్రైవర్లకు ఒక హైర్‌బస్ డ్రైవర్‌కి మెయింటెనెన్సు విభాగంలో ఇద్దరికి మొత్తం 23మందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. నెలవారీ ఉత్తమప్రతిభ చూపిన ఉద్యోగులకు నవంబర్ 2024నెలకి గాను అధిక ఎర్నింగ్స్ తెచ్చిన ఆరుగురు కండక్టర్లకు ముగ్గురు టిమ్ డ్రైవర్లకు ఇంధన పొదుపు చేసిన ముగ్గురు డ్రైవర్లకు నగదు బహుమతులు అందజేయడంతో పాటు ఎక్స్‌ట్రామైల్‌లో ఇద్దరు కండక్టర్లను ఎంపికచేసి ప్రశంసాపత్రాలు అందజేశారు. రీజినల్‌స్థాయిలో జనగామ డిపోనుంచి ప్రగతిచక్ర అవార్డులు పొందిన నలుగురు ఉత్తమ ఉద్యోగులను ప్రశంసిస్తూ ఇదే స్ఫూర్తిని మున్ముందు కొనసాగించి ప్రయాణీకుల మన్ననలు పొందుతూ డిపోకి మంచిపేరు తేవాలని కోరారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అవార్డు గ్రహీతలు, ఆఫీస్ సిబ్బంది, గ్యారేజ్ స్టాఫ్, సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర ఉద్యోగులు హాజరయ్యారు.

# పౌరహక్కులపై అవగాహన

*తరిగొప్పుల, డిసెంబరు 31 (ప్రభాతవార్త) :*



పౌరహక్కులపై ప్రతీఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల తహసిల్దార్ నాగేశ్వరచారి అన్నారు. మండల పరిధిలోని అబ్దుల్‌నాగారం గ్రామంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సై శ్రీదేవి, ఎంపిడిఓ ఆలేటి దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ ,బీసీ, మైనార్టీలపై జరుగుతున్న అన్యాయాలు, దాడులు ఎప్పటికప్పుడు పోలీసులకు తెలియజేయాలని, హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐ రవీందర్, పంచాయతీ కార్యదర్శి కంకటి రవీందర్, వివిధశాఖల అధికారులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ

*తరిగొప్పుల, డిసెంబరు 31 (ప్రభాతవార్త) :*

తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక శివాలయ ప్రాంగణంలో అయ్యప్ప మహాపడిపూజ మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన ఏడెల్లి రాకేష్ రెడ్డి కన్నెస్వామి నిర్వహించిన మహా పడిపూజ పురోహితులు చెప్పల సతీష్‌శర్మ, గురుస్వామి గొలనుగొండ శ్రీను ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహాపడిపూజలో స్వామియే శరణం శరణంఅయ్యప్ప అంటూ ఆలయ ప్రాంగణం అయ్యప్పస్వామి నామస్మరణతో మార్మోగింది. ఈమహాపడిపూజ మహోత్సవానికి పెద్దఎత్తున అయ్యప్పస్వాములు, భక్తులు పాల్గొని భజన పాటలు, భక్తిగీతాలు ఆలపించారు. అనంతరం మహాభిక్ష నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపల్లిలో తాగునీటి సమస్య పరిష్కారించాలి

*బచ్చన్నపేట, డిసెంబరు 31 (ప్రభాతవార్త) :*



నాగిరెడ్డిపల్లి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను ఉన్నతాధికారులు పరిష్కారించాలని నాగిరెడ్డిపల్లి గ్రామస్తులు కోరారు. తాగునీటి కోసం నాగిరెడ్డిపల్లి గ్రామంలో కురుమ వాడలోని గతనెల రోజులుగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని, ఈ సమస్యను వెంటనే పరిష్కారించాలని సంబంధిత అధికారులను కోరుతూ గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. గత 25రోజుల నుండి గ్రామప్రజలు తమ తాగునీటి వ్యవస్థ కోసం వేయించినటువంటి తాగునీటి బోరువ్యవస్థను పట్టించుకోని అధికారులు ఈసమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో ఐలయ్య, మహేష్, స్వామి, రవి, లింగం, రవి, కనకయ్య, అశోక్ తదితరులు వార్డులోని సభ్యులు తాగునీటి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు.

# ప్రతీఎకరాకు సాగునీరు అందిస్తాం

*రఘునాథపల్లి, డిసెంబరు 31 (ప్రభాతవార్త) :*



నియోజక వర్గంలోని ప్రతీఎకరాకు సాగునీరు అందించే ందుకు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషి చేయడం జరుగుతుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు బొమ్మకూరు రిజర్వాయర్ నుండి మచ్చుపహాడ్ వెళ్లే మెయిన్ కెనాల్ వద్ద ఓటీ ఏర్పాటు చేసి అక్కడ నుండి కాలువ ద్వారా గిద్దబండతండా నుండి మంగళిబండ తండా వరకు వెళ్ళు కాల్వను కొంతమంది రైతులకు సర్వే నెంబర్లు తప్పుగా ఉండడం వలన అవార్డు రాలేదని, దానిని సరిచేసి రైతులకు అవార్డు ఇప్పించి పెండింగ్ ఉన్న కాల్వను మరమ్మత్తులు చేయడం జరుగుతుందన్నారు. రెండుపంటలకు నీళ్లు అందించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు జనగామ ఆర్డిఓ, రఘునాథపల్లి తహశీల్దార్ హుసేన్, గ్రంథాలయం చైర్మన్ రాంబాబు పరిశీలించి రైతులకు సాగునీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. రైతులకు రావాల్సిన అవార్డుని ఇప్పిస్తామని తెలిపారు. అలాగే త్వరలోనే గ్రామాలకు నీటిని విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు మాజీ జడ్పీటీసీ లింగాలజగదీష్ చందర్‌రెడ్డి. మండలపార్టీ అధ్యక్షులు కోళ్లరవి, ప్రధానకార్యదర్శి కావటిభాస్కర్, నాయకులు తదితరులున్నారు.

# దళారుల చెరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**పిఎసిఎస్,డిఆర్డిఏ, ఐకెపిల సహకార సేవలు రైతులకా ? దళారులకా ?....**

**పురుగు మందుల వ్యాపారాలకు, దళారులకు కొమ్ముకాస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలపై చర్యలేవి...?**

**మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల అక్రమాలపై అధికారులు విచారణ చేపట్టాలి**



*ప్రభాత వార్త పినపాక, డిసెంబర్ 29.*

మండల వ్యాప్తంగా రైతులకు పెట్టుబడి పేరుతో కొంతమంది పెట్టుబడిదారులు, దళారులు సన్నకారు, చిన్నకారు రైతుల పాలిట గుదిబండలా తయారయ్యారనే ఆరోపణలు నిత్యం వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వాలు మారినా,పార్టీలు మారినా కొందరు ఎరువుల,పురుగు మందుల యజమానులు పెట్టుబడిదారి వ్యవస్థను అడ్డం పెట్టుకొని రైతులను ఆర్థికంగా నిలువ దోపిడీ చేస్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం,వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడం కోసం ఎన్నో పథకాలను, ప్రణాళికలను తీసుకొచ్చి అమలు చేస్తు రైతులు పండించిన ప్రతి పంటకు కనీస మద్దతు ధరలను ప్రకటించినప్పటికి క్షేత్రస్థాయిలో మద్దతు ధర ప్రకటన కాగితాలకే తప్ప పంటను పండించిన రైతులకు పూర్తిస్థాయి మద్దతు ధర దక్కటం లేదనేది వాస్తవం,ఇలాంటి వాస్తవాన్ని జిల్లా అధికార యంత్రాంగం గుర్తించట్లేదా అని పలువురు బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి,పత్తి సాగు చేస్తున్న ఏజెన్సీ ప్రాంతంలో ఏ రైతును కదిలించిన మద్దతు ధర దక్కటం లేదనే ఆరోపణలు గట్టిగానే వినబడుతున్నాయి. పిఎసిఎస్,ఐకెపి, డిఆర్డిఏ స్థానిక సొసైటీ ఇన్చార్జుల సహకారంతో కొందరు వ్యాపారులు దళారులు పెట్టుబడిదారులు రైతుల నుంచి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేయడమే కాకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తామే సొంతంగా ధాన్యాన్ని పండించినట్లుగా పత్రాలు సృష్టించి పంటను విక్రయించి లబ్ధి పొందుతున్నారని తెలుస్తోంది.కొందరు ధాన్యం కొనుగోలు సెంటర్ల ఇన్చార్జులు తమ స్వలాభం కోసం రైతు శ్రేయస్సుని మరిచి,స్థానికంగా ఉన్న కొంతమంది ఎరువులు, పురుగు మందుల వ్యాపారస్తులతో కుమ్మక్కై ఇ బయ్యారం,జానంపేట పరిసర ప్రాంతాల్లో బహిరంగంగానే తమ దుకాణాల ముందే ధాన్యం లారీలకు లోడింగ్ చేస్తున్న దృశ్యం మండల వ్యాప్తంగా నిత్యం కనబడుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొంతమంది వ్యాపారస్తుల గోడౌన్ లలో ఇప్పటికీ ధాన్యం పట్టుబడి చేసేన నిలవలు ఉన్నాయి. ఇదిలా ఉంటే ఇప్పటికీ రైతులకు ఖాళీ సంచులు లేక తుఫాను,అకాల వర్షల భారీ నుంచి తాము ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కాపాడుకోలేక కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు.రైతుల దగ్గర నుంచి తక్కువ ధరకు ధాన్యంను కొనుగోలు చేసిన స్థానిక పెట్టుబడిదారులు, దళారులు వారి కుటుంబ సభ్యుల పేర్ల మీద కొనుగోలు సెంటర్లలో అమ్మకాలు జరిపి రైతుల కష్టానికి దక్కవలసిన ప్రభుత్వ మద్దతు ధర ప్రతిఫలం సైతం తామే లబ్ధి పొంది,సన్నా చిన్న కారు రైతులకు అతి తక్కువ ధరకు లెక్క కట్టి వారిని ఆర్థికంగా దోచుకుంటున్నారని కొందరు గిరిజన రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయలు సన్న వడ్లకు బోనస్ ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. అయితే ఇదే అదునుగా చేసుకున్న వ్యాపారస్తులు దళారులు 500 రూపాయల బోనస్ డబ్బును సైతం తెలివిగా తమ గల్లా పెట్టేలో వేసుకుంటున్నారు. గడిచిన కొన్ని సంవత్సరాలుగా మండలంలోని ఇ బయ్యారం,జానంపేట, సీతంపేట,గోపాలరావు పేట ధాన్యం కొనుగోలులో స్థానిక వ్యాపారులు సిండికేట్ గా మారి రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధరకు అక్రమ మార్గంలో అమ్ముకొని లక్షల రూపాయలు లాభాలను గడించారు. పిఎసిఎస్, జిసిసి,డిఆర్డిఏ ఆధ్వర్యంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొందరు బడా వ్యాపారస్తులు కోట్ల రూపాయలు ధాన్యం అమ్మకాలకు సంబంధించిన లావాదేవీల పూర్తి సమాచారం ప్రభాతవార్త సేకరించింది. కౌలు రైతుల పేరుతో ఏజెన్సీ చట్టాల విరుద్ధంగా వ్యాపారాలు చేస్తూ మండలంలో మేము చెప్పింది శాసనమనే విధంగా వీరు ప్రవర్తిస్తున్న తీరుపై ప్రభుత్వం,ఉన్నత అధికారులు దృష్టి సారించాలని మండల ప్రజలు,బాధిత రైతులు కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో ఆరోపణలు వినబడుతున్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రంలో గడచిన ఐదు సంవత్సరాలుగా పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని స్థానికంగా పెద్ద దుమారమే లేస్తుంది. ఇ బయ్యారం, సీతంపేట,జానంపేట కి చెందిన కొంతమంది పురుగుమందుల వ్యాపారస్తులు స్థానిక రైతుల దగ్గర నుండి ధాన్యం కొనుగోలు చేసి కొనుగోలు కేంద్రాలలో విక్రయిస్తున్న విషయాలపై నిఘా సంస్థలు దృష్టి సారించినట్లు తెలుస్తోంది.ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయాలకు సంబంధించి సేకరించిన కొంత సమాచారం ప్రకారం పెద్ద ఎత్తున స్థానిక రైతులకు అన్యాయం జరిగిందని తెలుస్తోంది.ఎరువులు, పురుగుమందుల విక్రయాలు చేస్తూ కొద్ది సంవత్సరాలుగా ధాన్యం విక్రయాలు జరిపిన బడా బాబులపై సంబంధిత ఉన్నత అధికారులు ఇప్పటికైనా దృష్టి పెట్టి విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు.

# వాల్ క్యాలెండర్ల ఉచిత పంపిణీ అభినందనీయం

**- ఐలూ కృషిని ప్రశంసించిన జిల్లా జడ్జి**

*కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*

ప్రతి ఏడాది ప్రచురిస్తున్న విధంగానే ఈ ఏడాది కూడా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన ఆరు పేజీల 2025 సంవత్సరపు క్యాలెండర్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాలులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు తమ పని ప్రణాళికను సిద్ధం చేసుకోవడంలో ఏ.ఐ.ఎల్.యు. క్యాలెండర్ ఉపయోగపడుతుందని, వాల్ క్యాలెండర్లు ముద్రించి, న్యాయవాదులకు ఉచితంగా పంపిణీ చేయటం అభినందనీయమని ఏ.ఐ.ఎల్.యు. కృషిని ప్రశంసించారు. ఈ వాల్ క్యాలెండర్ లో కోర్టు పనిదినాల వివరాలతో పాటు, తెలుగు తిథులు, ఇతర పండగల వివరాలతో, కుటుంబం మొత్తానికి పనికి వచ్చే విధంగా ఉన్నదన్నారు. తొలుత ఏ.ఐ.ఎల్.యు. కోర్టు కమిటీ అధ్యక్షులు కె. పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా జడ్జి ప్రసంగించారు. తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు, ఏ.ఐ.ఎల్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ, న్యాయమూర్తులు బి. రామారావు, ఏ.సుచరిత, బార్ అధ్యక్షుడు ఎల్.సత్యనారాయణ, ఐలు జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్, ఏ.ఐ.ఎల్.యు. జిల్లా బాధ్యులు జె.శివరాం ప్రసాద్, పి. కిషన్ రావు, రావిలాల రామారావు, జి.కె. అన్నపూర్ణ, జి. సునంద, అరికాల రవి కుమార్, ఉప్పు అరుణ్, తెల్లబోయిన రమేష్, పిట్టల రామారావు, శ్రీరాముల రవి, బార్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు తోట మల్లేశ్వర్ రావు, ఎస్.ప్రవీణ్ కుమార్, దూదిపాల రవి కుమార్, సాదిక్ పాషా, నల్లమల ప్రతిభ, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పి.వి.డి. లక్ష్మీ, లావణ్య, విశ్వ శాంతి సీనియర్ న్యాయవాదులు ఉదయ భాస్కర్ రావు, వై. బాబురావు, వి.వి.సుధాకర్ రావు, వి. నాగిరెడ్డి, ఆర్. విజయ్ కుమార్, పి.గణేష్ బాబు, ఏ. రాం ప్రసాద్, జి. రామచంద్రా రెడ్డి, జె. పద్మనాభ రావు, వెల్లంకి వెంకటేశ్వర రావు, భాగం మాధవ రావు, డి. రమేష్, ఎస్. విజయ భాస్కర్ రెడ్డి, ఎల్.వి. దుర్గ రావు తదితరులు పాల్గొన్నారు.




# భారీగా మొక్కలు నాటాలి

**- మాతాశిశు ఆస్పత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్**

*కొత్తగూడెం, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



మంగళవారం కొత్త గూడెం మున్సిపాలిటీ పరిధిలో ని రామవరం లో ఉన్న మాతా శిశు ఆరోగ్య కేంద్రం బయట మొక్కల ప్లాంటేషన్ చేయడానికి స్థలాన్ని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. మాత శిశు ఆరోగ్య కేంద్రం బయట ఉన్నటువంటి 1.5 ఎకరాల ఖాళీ భూములు మొక్కలు నాటాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీ ప్రదేశంలో భారీగా మొక్కలు నాటాలని అధికారులకు ఆదేశించారు. ఉన్నటువంటి ఖాళీ ప్రదేశాన్ని మూడు భాగాలుగా విభజించి ఔషధ మొక్కలు, సుందరీకరణ మొక్కలు మరియు భారీ వృక్షాలను నాటాలని అధికారులకు సూచించారు. మాతా శిశు కేంద్రానికి వచ్చే రోగులు మరియు ప్రజలకు నీడనిచ్చేలా మరియు ఆరోగ్య కేంద్రం అందంగా ఉండేలా సుందరీకరించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా వర్షం నీరు నిలవకుండా, నీరు భూమిలోకి ఇంకే విధంగా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని, రానున్న వర్షాకాలంలోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషంజన్ స్వామి, మున్సిపల్ డి ఈ రవి కుమార్ మరియు 8,9 వార్డు కౌన్సిలర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రి నిర్వహణ నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే ఆగ్రహం

**- వైద్యులయ కొరతపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా**

**- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు**

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**- రామవరం మాతాశివు ఆస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యే**

*కొత్తగూడెం, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



పట్టణంలోని రామవరం ఏరియా మాత శిశు ఆస్పత్రి నిర్వహణ నిర్లక్ష్యంపై కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం అయన ఆకస్మికంగా సందర్శించారు. వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడం, ల్యాబ్ మూసివేసి ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... సిబ్బంది కొరత ఉన్నప్పటికీ విధుల్లో ప్రస్తుతం వున్నా సిబ్బంది అందుబాటులో లేకుండా విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తుండటం సరిది కాదన్నారు. విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. సరైన సేవలు అందకపోవడం వల్లే గత ఏడాది 400 కాన్పులకు గాను 150కి పడిపోయిందని, ఈ నిర్లక్ష్యం పేదలకు అన్యాయం చేయడమేనని అన్నారు. 16 మంది వైద్యులు ఉండాల్సిన ఆస్పత్రిలో కేవలం ఇద్దరు వైదులు మాత్రమే ఉండటంపై ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. రేడియాలజీ, ల్యాబ్ నిర్వహణ అస్థవ్యస్థగా ఉందని, దీన్ని సరిచేయాల్సిన బాధ్యత జిల్లా వైద్యశాఖ అధికారులపై ఉందన్నారు. ఆస్పత్రి సమస్యపై రాష్ట్ర ముఖ్యమంత్రి, వైద్యశాఖ మంత్రికి నివేదిస్తామని తెలిపారు. కూనంనేని వెంట నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, లగడపాటి రమేష్, ఖయూమ్, తూముల శ్రీను తదితరులు వున్నారు.

# ప్రజలతో మమేకమై పనిచేస్తే పది కాలాలు గుర్తుండిపోతాం

**పదవి విరమణ అనంతరం**
**ప్రశాంత జీవితం గడపాలి**
**పంచాయతీ కార్యదర్శి హరిశ్చంద్రా రెడ్డి సేవలు మరువలేనివి**
**అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి**
**ఘనంగా పంచాయతీ కార్యదర్శి హరిశ్చంద్రా రెడ్డి కి వీడ్కోలు**





*గణపురం డిసెంబర్ 31 ప్రభాత వార్త*

ఉద్యోగ రీత్యా ప్రజలతో మమేకమై పనిచేస్తే పది కాలాలు వారికి గుర్తుండిపోతామని అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి డిపిఓ లు అన్నారు. మంగళవారం మండలంలోని చెల్పూర్ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ పదవి విరమణ పొందిన చింతలపూడి హరిశ్చంద్రా రెడ్డి, పద్మా దంపతులకు చెల్పూర్ రైతు వేదికలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఘనంగా వీడ్కోలు పలికారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి జిల్లా పంచాయతీ అధికారి నారాయణ రావులు హజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శిగా హరిశ్చంద్రా రెడ్డి, గణపురం మండలంలో సుమారు 22 సంవత్సరాల పాటు సేవలు అందించడం గొప్ప విషయం అన్నారు. పనిచేసిన ప్రతిచోట వివాదరహితుడిగా ప్రజల మన్ననలు పొందారని అన్నారు. పాలకవర్గంలో ఎవరున్నా వివాద రహితుడిగా తన విధులు నిర్వహించడం వల్లే ఈరోజు ఆయన పదవీ విరమణ వీడ్కోలు సమావేశానికి పెద్ద సంఖ్యలో మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు సహచర ఉద్యోగులు ప్రజలు తరలివచ్చారని వారు ఈ సందర్భంగా అన్నారు. పదవి విరమణ అనంతరం ఆయన తమ కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవనం గడపాలని వారు ఆకాంక్షించారు. అనంతరం తాజా మాజీ ప్రజా ప్రతినిధులు మండల పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది చెల్పూర్ గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో హరిశ్చంద్రా రెడ్డి, పద్మ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ భాస్కర్,జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ఉమ్మల్ల విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్**

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ప్రజలందరికీ ఆంగ్ల సంవత్సరాది నూతన సంవత్సర శుభాకాంక్షలను బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది యెర్రా కామేష్ తెలిపారు. రానున్న నూతన సంవత్సరంలో పోలీస్, రెవెన్యూ, మీడియా ప్రతినిధులు, జిల్లా అధికారులు, కార్మికులు, కర్షకులు, రైతులు, మహిళలు, యువతీయువకులు,విద్యార్థులు వారువారు ఎంచుకున్న రంగాల్లో ఎలాంటి ఒడిదుడుకులు, ఆటంకాలు ఎదురుకాకుండా దిగ్విజయంగా ముందుకు సాగాలని మనసారా ఆకాంక్షించారు. గడిచిన ఏడాది చేదు, తీపి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ రెట్టించిన ఉత్సాహంతో నూతన ఏడాదిని ప్రారంభించాలని ఆకాంక్షించారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

*జూలూరుపాడు, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, వారితో చర్చలు జరిపి వారి సమ్మెను విరమింపజేయాలని ఏఐవైఎఫ్ జూలూరుపాడు మండల కార్యదర్శి చాంద్ పాషా ప్రభుత్వాన్ని ఒక ప్రకటన లో కోరారు. సీఎం ఎన్నికల ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంచార్జిలచే తాత్కాలిక బోధన, కేజీబీవీల పర్యవేక్షణల వల్ల విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని, కేజీబీవీలపై అవగాహన లేని వారిని ఇంచార్జిలుగా నియమిస్తే విద్యార్థులు అన్ని విధాలుగా నష్టపోతారని ఆయన అన్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని వెంటనే స్పందించి విద్యార్థులు రోడ్లు ఎక్కకుండా చూసుకోవాలన్నారు. అలాగే సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి వారిని రెగ్యులరైజ్ చేయాలని, వారిని విద్యా శాఖలో విలీనం చేసి, అన్ని బెనిఫిట్స్ అందేలా చూడాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిదేనని, ప్రజాపాలనలో నూతన ప్రభుత్వం పై తిరుగుబాటు జరగకుండా చూసుకోవాలని హితవు పలికారు. విద్యార్థులు ఇబ్బందులు పడితే మాత్రం సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెలో కలిసి పాల్గొని వారి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ రోహిత్‌రాజు

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



జిల్లా ప్రజలకు ఎస్పీ రోహిత్‌రాజు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందామని అన్నారు. అందరూ పోలీసుల సూచనలు, సలహాలు పాటిస్తూ తమకు సహకరించాలని అన్నారు. ఎక్కడా ఎలాంటి అల్లర్లు, గొడవలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, అర్ధరాత్రి వరకు పోలీసుల గస్తీ ఉంటుందని అన్నారు. ఇతరులకు ఇబ్బందులు కలగకుండా వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. ఈ నూతన సంవత్సరం మీ జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వన్‌టౌన్ సీఐ కరుణాకర్

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం వన్‌టౌన్ పరిధిలోని ప్రజలకు వన్‌టౌన్ సీఐ కరుణాకర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా, సంబురంగా పండుగను జరుపుకోవాలని అన్నారు. ఈ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. మీరు అనుకున్న లక్ష్యాలు చేరుకోవాలని అన్నారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన త్రీటౌన్ సీఐ శివప్రసాద్

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం త్రీ టౌన్ పరిధిలోని ప్రజలకు త్రీటౌన్ సీఐ శివప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. మీరు అనుకున్న లక్ష్యాలు చేరుకోవాలని అన్నారు. ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా, సంబురంగా పండుగను జరుపుకోవాలని అన్నారు.




## కమలాపూర్ లో విషాదం.!

**మైక్రో ఫైనాన్స్ వేధింపులతో భార్యాభర్తల ఆత్మహత్య**

**అనాధలుగా మారిన ఇద్దరు చిన్నారులు..**

*భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:*



భూపాల పల్లి మండలంలోని కమాలాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బానోత్ దేవేందర్(37) చందన(32) భార్యభర్తలు జిల్లా కేంద్రంలో మైక్రో ఫైనాన్స్ సంస్థలలో గతంలో రుణాలు తీసుకున్నారు. తీసుకున్న రుణాలను ప్రతి వారం వారం చెల్లించాల్సి ఉంటుంది. గత కొద్ది రోజులుగా తీసుకున్న అప్పును తిరిగి చెల్లించకపోవడంతో మైనాన్స్ సంస్థల సిబ్బంది, తోటి సభ్యులు ప్రతి రోజు ఇంటికి వచ్చి గోడవలకు దిగినట్లు తెలిపారు. ఫైనాన్స్ సంస్థల వేదింపులతో గత డిసెంబర్ 6వ తేదిన చందన క్రిమిసంహాకర మందు త్రాగి ఎంజీఎంలో చికిత్స పోందతు మంగళవారం ఉదయం చనిపోయింది. చందన అత్మహత్యయత్నానికి పాల్పడి చావుబతుకుల మద్యన ఉండగా డిసెంబర్ 20వ తేదిన భర్త దేవేందర్ తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతులకు ఇద్దరు కుమారులు ఉండగా వారి మరణంలో ఆనాధలుగా మారారు. ప్రభుత్వం స్పందించి అదుకోవాలని కోరారు. స్వచ్ఛంద సంస్థలు, దాతలు అనాధలను చేరదియాలని గ్రామస్తులు, బందువులు కోరారు..

## నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

*కొత్తగూడెం, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*

జిల్లా ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్. జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆంగ్ల నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. 2025 సంవత్సరంలో జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోశాలతో అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు.జిల్లాలో మంచి పంటలు పండి, పారిశ్రామిక పరంగా విద్యా పరంగా మరియు పర్యాటకంగా మంచి అభివృద్ధిని సాధించాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందేవిధంగా కృషి చేస్తామని, అన్ని రంగాల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేరాలని ఆయన ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి జిల్లా అధికారులు అందరూ కలిసి కొత్త ఉత్సాహంతో పని చేద్దామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## మన తపాల - మన సేవలు పోస్టల్ స్కీం

**- బుక్‌లెట్‌ను కలెక్టర్‌కు అందజేసిన ఉద్యోగులు**

*కొత్తగూడెం, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*

పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవల గురించి ప్రజలకు విస్తృతంగా తెలియజేసేందుకు, తపాల సేవలను మరింత విస్తృతం చేసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని పాల్వంచ ఐపీవో వీరన్న చెప్పారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను కలిసి మన తపాల - మన సేవలు పోస్టల్ స్కీం'కి సంబంధించిన బుక్‌లెట్‌ను అందజేశారు. మన తపాల సేవలు గురించి సంబంధించిన ఆఫీస్‌లకు ఇన్ఫర్మేషన్ ఇచ్చి ప్రజలకు తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పీఎం మాచర్ల రమేష్, అలీం, సిద్దు తదితరులు పాల్గొన్నారు.



# సిఐటియులో చేరిన మానుకోట మున్సిపల్ కార్మికులు

11వ, పిఆర్సి ప్రకారం కనీస వేతనం

26,000 ఇవ్వాలి

పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు




మహబూబాబాద్.టౌన్. డిసెంబర్ 31,(ప్రభాతవార్త). మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్మికులు మంగళవారం సిఐటియు లో చేరారు. స్థానిక గాంధీ పార్క్ ఆవరణలో జరిగిన సభలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు కుంట ఉపేందర్ పట్టణ కన్వీనర్ కుమ్మరి కుంట్ల నాగన్న మున్సిపల్ రాష్ట్ర నాయకులు కాంపల్లి శ్రీను సమక్షంలో సుమారు 150 మంది కార్మికులు సీఆర్టియు నుండి సిఐటియు లోకి చేరారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి సిఐటియు నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు 11వ పిఆర్సి ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని అలాగే కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలని, కార్మికులకు పెరిగిన వేతనం అందరికీ అమలు చేయాలని, కార్మికుల మధ్య వ్యత్యాసం ఉండకూడదని అందరికీ వేతనాలు అమలయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని వారు అన్నారు. మున్సిపల్ లో కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యం పట్ల నిరంతరం శ్రమిస్తున్నా మున్సిపల్ సిబ్బంది అడుగడుగునా వివక్షతకు గురౌతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించబోయే కనీస వేతనం రూ.26,000/లుగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ..జీఓఆర్టి నెం.60, 63 లలో నిర్ణయించిన విధంగా కేటగిరీల వారీ వేతనాలను అమలు చేయాలన్నారు. జీఓఆర్టి నెం. 1037లో ప్రతిపాదించిన మున్సిపాల్టీలలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పజెప్పాలనే నిర్ణయాలను ఉపసంహరించుకోవాలి రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలను వెంటనే ఇవ్వాలని కోరారు. ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులకు రూ.25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని, దహన సంస్కారాలకు రూ.30,000/లు ఇవ్వాలన్నారు. వయస్సు మీరిన, అనారోగ్యానికి గురైన కార్మికునికి రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని అన్నారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించాలని, ఈనెల 25 వరకు తమ సమస్యలు పరిష్కారం కాకుండా నిర్వాదిక సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పుచ్చకాయల ఎల్లయ్య, ఆకారం విజయ్, ఇమ్మడి పద్మ ,తప్పెట్ల రజిని కుమార్, తప్పెట్ల శ్రీధర్, మధుసూదన్, అశోక్, రాములు, జల్లె వీరన్న, నవీన్, అర్చన, పద్మ, పాల్గొన్నారు

# పద్మశాలీలు అన్నిరంగాల్లో అభ్యున్నతిని సాధించుటకు ఐక్యంగా కృషిచేయాలి

-పద్మశాలిసంఘం

జిల్లాఅధ్యక్షులు వేముల వెంకన్న



గార్ల, డిసెంబర్31 (ప్రభాతవార్త): పద్మశాలీల హక్కుల సాధనకోసం ఐక్యంగా పోరాడి, అన్నిరంగాల్లో అభ్యున్నతిని సాధించుటకు ఏకతాటిపై ఐక్యంగా కృషి చేయాలని పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్రవర్కింగ్ ప్రసిడెంట్, మానుకోటజిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న అన్నారు. స్థానిక వర్తకసంఘంలో పద్మశాలీ సంఘం తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ ప్రసిడెంట్, మానుకోటజిల్లా ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షులు అలవాల రామకృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంఘం విస్తృతసమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రవట్టసభల్లో సముచిత స్థానం పొందిననాడే రాజకీయ ఎదుగుదల, జిల్లాకేంద్రంలో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు జరిగి ఉద్యోగ భృతి లభించిన నాడే ఆర్థికంగా ఎదుగుదల లభిస్తుందని, అందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవచూపి అన్నిరంగాల్లో అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. అర్హులందరికి రేషన్‌కార్డులు మంజూరు చేయాలని, పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. హక్కుల పరిష్కారం, సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు సాగించేందుకు చైతన్యం కావాలని, వెనుకబాటుతనం, బిడియం వదిలి ఐక్యంగా ముందుకు రావాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లాకోర్టు ఏజిపి తాటిపాముల సునిత, సంఘం జిల్లా యువజన సంఘం అధ్యక్షులు దొంతు పురుషోత్తం, మండల గౌరవఅధ్యక్షులు కోట ఉత్తరయ్య, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు వేముల రవీందర్, సంఘం నాయకులు చిలకనర్సయ్య, చిలక శ్రీనివాస్, బేతి వెంకటేశ్వర్లు, జంగం శ్రీనివాస్, ఎలగం సత్యనారాయణ, గుండేటి వీరభద్రం, నాగరాజు, స్వర్ణకృష్ణ, ఎలగం హుస్సేన్, గంజి అనసూర్య, వెంటలి భారతి, అలవాల సత్యవతి, మోత్కూరి సర్వేష్, కోటశ్రీను, ఊరుగొండ సుందర్, రాజేషం, రఘుపతి, బుచ్చిబాబు, చింతలశ్రీను, దువ్వవీరస్వామి, నాగేశ్వరావు, మోహన్‌రావు, తదితరులున్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



గార్ల, డిసెంబర్31 (ప్రభాతవార్త): నిరంతరం జరుగుతున్న సైబర్‌నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై షేక్ రియాజ్‌పాష అన్నారు. మంగళవారం మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామం సుందరయ్య కాలనీలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సైబర్‌నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన సదస్సు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గుర్తుతెలియని ఫోన్‌నంబర్ల నుండి ఫోన్‌కాల్స్ వస్తే లిఫ్ట్ చేయరాదని, మెసేజ్‌లు, వాట్సాప్‌ల ద్వారా లింకులు వస్తే స్పందించరాదని, తెలియక లింక్‌క్లిక్ చేస్తే బ్యాంకుఖాతాలోని డబ్బులు అన్ని మాయమై సైబర్‌నేరగాళ్ళ చేతిలోకి వెళ్ళిపోతాయన్నారు. ఒకవేళ మోసపోతే వెంటనే సైబర్‌నేరగాళ్ళ ఫిర్యాదు 1930 నెంబర్‌కు ఫిర్యాదు చేసి, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు. యువత మత్తుపదార్థాలకు, వ్యసనాలకు బానిసలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మహిళల పట్ల సత్ప్రవర్తన కలిగి గౌరవంగా ఉండాలని, నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. అనంతరం సిపిఎం, డివైఎఫ్ఐ, రెడ్‌స్టార్ యూత్ ఆధ్వర్యంలో గ్రామపెద్దలతో కలిసి ఎస్సై రియాజ్‌పాషను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది సుధాకర్, హన్మంతు, నాయకులు వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి, వంగూరి కొండయ్య, వంగూరి పద్మ, సురేష్, కొండయ్య, వసంత, శ్రీనివాస్, లాలు, యాదమ్మ, తదితరులున్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

# ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్



మహబూబాబాద్ .డిసెంబర్ 31; ప్రభాతవార్త. తెలంగాణ రాష్ట్ర,మహబూబాబాద్ పార్లమెంట్ ప్రజలకు,కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కొత్త సంవత్సరం శుభారంభం కావాలని నూతన సంవత్సర అందరికీ మంచి జరగాలని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని నూతన సంవత్సరం ప్రారంభం లో ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా ప్రజలందరికీ మంచి జరగాలని,ఉన్నత లక్ష్యాలను చేరుకునే దిశగా నూతనోత్సాహంతో అడుగులు వేయాలని ఆకాంక్షించారు...


# బీపీ షుగర్, పేషెంట్లు ప్రతి నెల పరీక్ష చేసుకోవాలి

సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్



మహబూబాబాద్ డిసెంబర్31 ప్రభాత వార్త : మున్సిపల్ పరిధిలోని పేషెంట్లు బీపీ షుగర్ తప్పక టెస్టులు చేయించుకోవాలని శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలో ఇంద్ర నగర్ కాలనీ సబ్ సెంటర్ లో ఉన్న బస్తి దవాఖాన ఆయన సందర్శించి మాట్లాడారు ఈ సందర్భంలో అయన మాట్లాడుతూ షుగర్ బిపి ఉన్న వారిని నెలకు ఒకసారి పరీక్షలు చేయించుకోవాలన్నారు అలాగే థైరాయిడ్ వివిధ జబ్బులతో బాధపడే వారి యొక్క రక్త నమూనాలను సేకరించి టీ హబ్ కు పంపించాలన్నారు. పరీక్షల చేసిన అనంతరం డాక్టర్ కి చూపించి తగిన మందులను అందజేయాలని సిబ్బంది కి తెలిపారు అలాగే బస్తీ దావకానకు వచ్చేవారికి పరీక్షించి మందులను అందజేయాలని అలాగే కుక్క కాటు మందులను ఉంచుకోవాలన్నారు రెగ్యులర్ ఓపిని పెంచాలని , సబ్ సెంటర్ పరిధిలో గర్భిణీలకు ఆరోగ్యల పై సిబ్బంది ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు అందించాలని నెలవారీగా వారి రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శివ. స్టాఫ్ నర్స్ భవాని. రామారావు. హేమలత. యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు

# ఐఎన్‌టియుసి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



బయ్యారం, ప్రభాత వార్త, డిసెంబర్ 31. గంధంపల్లి కొత్తపేట ఐ ఎన్ టి యు సి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలలో కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, ఐ ఎన్ టి సి మండల అధ్యక్షుడు బొమ్మ కంటి రాంబాబు కేక్ కట్ చెసి అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు సురబాక వెంకన్న, ఇమ్మడి రాము, నీలం సాయి, ప్రశాంత్, కొమ్ము శీను, కారంపూడి రాజు, కొండ సంతోష్, మావర్ల శీను, మూతి కృష్ణ, ఇస్లావత్ రవి, శ్రీధర్, దుర్గా ప్రసాద్, రంగు సంతు, ఊళ్లోజు వీరేష్, భాస్కర్, సాయి కృష్ణ, చీమల కృష్ణ, కోటేష్, సిసింద్రీ, రవి, మెరుగు మల్ల శివ, బొమ్మగంటి సంతు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చిన రామయ్య







**-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

**-నేడు కూర్మావతారంలో స్వామి వారి దర్శనం**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శ్రీస్వామి వారు మొదటిరోజు శ్రీమహావిష్ణువు దశావతారాలల్లోని ప్రథమ అవతారమైన మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చి దీవించారు. మొదటగా అర్చక స్వాములు ఉత్సవమూర్తిని అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుంచి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పుర వీధులలో మేళతాళాలు, వేదమంత్రాల నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి కొబ్బరికాయతో దిష్టితీశారు. అదేవిధంగా ఊరేగింపులో భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరికాయలు కొట్టి నీరాజనం పలికారు. రామయ్య తిరిగే రోడ్లన్ని కలాపు చల్లి రంగురంగుల ముగ్గులను వేశారు. భక్తులు బాణాసంచాలు కాల్చి ఘనస్వాగతం పలికారు. స్వామి వారి ముందు మహిళా బృందం చేసిన కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల సందర్శనార్థం ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భక్తులకు మత్స్యావతార విశిష్టతను వివరించారు. శ్రీమహావిష్ణువు ధరించిన అవతారాల వరుసలో మొట్టమొదటి అవతారం మత్స్యావతారమని, ఈ అవతారానికి సంబంధించి రెండు గాధలు పురాణాలలో ఉన్నాయని, ఒకటి జ్ఞాననిధులైన వేదాలను బ్రహ్మ నుంచి అపహరించి, సముద్రంలో దాగి ఉన్న సోమకాసురుని సంహరించడానికై మత్స్యావతారం ధరించి వేదాలను ఉద్దరించాడని, రెండవది జలప్రళయం నుంచి నావలో ఉన్న వైవస్వత మనువును, సప్త ఋషులను, సృష్టికి అవసరమైన విత్తనాలను, ఔషధులను రక్షించాడని, ఈ అవతారాన్ని పూజించుట వలన కేతుగ్రహ బాధలు తొలగుతాయని వెల్లడించారు. అనంతరం సాయంత్రం వేళ స్వామి వారికి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించి దేవస్థాన ప్రాంగణానికి తీసుకుని వెళ్ళారు.

**-ఆకటుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా పలు భక్తబృందాలు తమ కళాపోషణతో భక్తులను ఆకట్టుకున్నాయి. మంగళవారం ఉదయం 12 గంటల నుంచి 1 గంటల వరకు భద్రాచలంకు చెందిన శ్రీరామభక్త భజన మండలి ఆధ్వర్యంలో టీ.ఉదయలక్ష్మి నామసంకీర్తన చేశారు. 2 గంటల నుంచి 4 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన బీ.లక్ష్మీనారాయన్ భగవతార్ మిథిలాస్టేడియంలో గోదాదేవి కళ్యాణం- హరికథను ఆలపించారు. సాయంత్రం 5 గంటల నుంచి 5.30 గంటల వరకు విజయవాడకు చెందిన దొడ్డా సుధారాణి ఆధ్వర్యంలో భక్తి సంగీతం, 5.30 గంటల నుంచి 6 గంటల వరకు కూచిపూడి నృత్యం, 6గంటల నుంచి 6.30 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన భాగి నారాయణశాస్త్రి ఆధ్వర్యంలో భక్తి సంగీతం, 7 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన వసుధ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం, 7 గంటల నుంచి 7.30 వరకు హైద్రాబాద్‌కు చెందిన పి.చంద్రబాల ఆధ్వర్యంలో కర్ణాటక సంగీతం, 7.30 గంటల నుంచి 8 గంటల వరకు కొత్తగూడెంకు చెందిన టీ.తనిష్కనాగసాయి ఆధ్వర్యంలో నృత్యం, 8 గంటల నుంచి 8.30 గంటల వరకు కొండపల్లికు చెందిన కొండవీటి శ్రీదేవి ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం, 8.30 నుంచి 9 గంటల వరకు భద్రాచలంకు చెందిన గుమ్మలూరి జయప్రధ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం, 9 గంటల నుంచి 9.30 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన శ్రీసీతారామమ్ మ్యూజిక్ సర్కిల్, ఉమా శ్రీరామ్ ఆధ్వర్యంలో కర్నాటక సంగీత కార్యక్రమాలకు భక్తులకు ఆకట్టుకున్నాయి.

**-నేడు కూర్మావతారం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి బుధవారం శ్రీమహావిష్ణువు అవతారాలలో రెండవ అవతారమైన కూర్మావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. "దేవతలు, రాక్షసులు మందర పర్వతాన్ని కవ్వంగా, వాసుకి అనే పామును తాడుగా చేసుకుని, అమృతానికై క్షీరసాగరాన్ని చిలుకుతున్న సమయంలో ఏ ఆధారం లేక మందరగిరి మునిగిపోగా, దేవతలు, రాక్షసుల ప్రార్ధనపై శ్రీహరి కూర్మావతారాన్ని ధరించి మందర పర్వతాన్ని తన వీపున నిలువుకుని పైకెత్తి సహాయపడ్డాడు. ఈ అవతారాన్ని దర్శించుట వలన శనిగ్రహ సంబంధమైన దోషాలు తొలగుతాయని వేదపండితుల ఉవాచ.

# సర్వజ్ఞలో నూతన సంవత్సర వేడుకలు




**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 31, ప్రభాతవార్త**

ఖమ్మం లోని వి.డి.వోస్ కాలనీలోగల సర్వజ్ఞ పాఠశాలలో నూతన సంవత్సర స్వాగత వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని పాఠశాల నిర్దేశకులు ఆర్. వి. నాగేంద్రకుమార్, నీలిమలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడంతూ గడిచిన ప్రతి సంవత్సరం అనేక కొత్త పాఠాలను నేర్పుతుందని, నూతన సంవత్సరంలో విజయశిఖరాలను చేరుకోవాలంటే మంచి ఆలోచనలు, ఆహారపు అలవాట్లు, క్రమశిక్షణ, సమయపాలన, అధ్యయనం ఇంగితజ్ఞానం వంటి సద్గుణాలను అలవరచుకోవాలని అలాగే మన ఉన్నతికి అవరోధాలుగా నిలచే అవలక్షణాలు కోపం, బద్ధకం, నిర్లక్ష్యం వంటి వాటిని గడించిన ఏడాదిలోనే వదిలేయలన్నారు. నూతన సంవత్సరం సర్వమానవాళికి, జీవకోటికి అనంతమైన శుభాలు చేకూర్చాలని ఆకాంక్షించారు. అనంతరం నూతన సంవత్సర కేక్ కట్చేసి, విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# రెజొనెన్స్ శ్రీనగర్‌లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 31, ప్రభాతవార్త:**



స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టబోతుండగా రాబోయే సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ చిన్నారులు ఆట, పాటలతో ఉత్సాహంగా కేరింతలు కొడుతూ ఆనందించారు. ఈ సందర్భంగా Ꮭడెరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ఇంకా కొత్త విషయాలు తెలుసుకోవాలని, మంచి అలవాట్లు అలవర్చుకుని, అవధులులేని ఉత్సాహంతో ముందుకు సాగాలని, మీ తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపి వారిని సంతోషపరిచే విధంగా ఉండాలని తెలియజేశారు. గత సంవత్సరం అనుభవాల స్ఫూర్తితో, ఈ సంవత్సరం మరెన్నో విజయాలను సాధించి, మీరు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నానని విద్యార్థులకు సందేశాన్నిస్తూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజశారు. ఈ సందర్భంగా Ꮭడెరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ గత సంవత్సరంలో చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని, గత సంవత్సరంలో నేర్చుకోలేని మంచి సంగతులను కొత్త సంవత్సరంలో నేర్చుకొని ముందుకు సాగాలని, మీ కలలన్ని నెరవేరాలని, కొత్త లక్ష్యాలతో ముందుకు సాగాలని తెలియజేస్తు అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేసి చిన్నారులకు పంచారు. హాపీ న్యూ ఇయర్, గుడ్ Ꮭబె ఓల్డ్ ఇయర్ అంటూ నినాదాలతో పాఠశాల ప్రాంగణం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులకు, తల్లిదండ్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

# మత్స్యావతారంలో దర్శనమిచ్చిన పర్ణశాల రామయ్య

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారు మంగళవారం మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీమహావిష్ణువు ధరించిన అవతారాల వరుసలో మొట్టమొదటి అవతారం మత్స్యావతారం. ఈ అవతారానికి సంబంధించి రెండు గాధలు పురాణాలలో ఉన్నాయని, ఒకటి జ్ఞాననిధులైన వేదాలను బ్రహ్మ నుంచి అపహరించి, సముద్రంలో దాగి ఉన్న సోమకాసురుని సంహరించడానికై మత్స్యావతారం ధరించి వేదాలను ఉద్ధరించాడని, రెండవది జలప్రళయం నుంచి నావలో ఉన్న వైవస్వత మనువును, సప్త ఋషులను, సృష్టికి అవసరమైన విత్తనాలను, ఔషధులను రక్షించాడని, ఈ అవతారాన్ని పూజించుట వలన



కేతుగ్రహ బాధలు తొలగుతాయని వెల్లడించారు. మత్స్యావతారంలో ఉన్న స్వామి వారిని, ఉత్సవమూర్తులను ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టేజీ వద్ద సింహాసనంపై కూర్చోబెట్టారు. పర్ణశాలకు వచ్చే భక్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పలువురు భక్తులు మత్స్యావతారంలో ఉన్న స్వామి వారిని దర్శించుకున్నారు. మంగళవారం మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీరామ జననం హరికళ కాలక్షేపం నిర్వహించారు. స్వచ్ఛంద సేవకులచే ఏర్పాటు చేసిన కోలాటం, వేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ స్వామి వారికి తిరువీధి సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, ముఖ్య అర్చకులు శేషం కిరణ్‌కుమారాచార్యులు, భార్గవాచార్యులు, వేదపండితులు మల్లూరు రవికుమార్‌శర్మ, నలదీగల నర్సింహాచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజాచార్యులు, ఆలయ సిబ్బంది శివ, రాము, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బుధవారం స్వామి వారు కూర్మావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## మూల మలుపుపై మరో ప్రమాదం బోల్తా కొట్టిన ట్రాలీ వాహనం

*గూడూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

గూడూరు బస్టాండ్ సెంటర్‌లోని మూలమలుపు ప్రమాదాలకు నెలవుగా మారింది. ఎన్‌హెచ్ నిర్మాణం తర్వాత మూడు రోడ్లకు కూడలిగా ఉన్న



బస్టాండ్ సెంటర్‌లో ప్రమాదాల నివారణకు అవసరమైన శాశ్వత చర్యలు చేపట్టడంలో చోటు చేసుకుంటున్న నిర్లక్ష్యం కారణంగా తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. మూలమలుపు వద్ద మహబూబాబాద్ వైపు నుండి వచ్చే వాహనాలు బోల్తా పడుతున్న సంఘటనలు జరుగుతున్నాయి. ఆరు మాసాల క్రితమే (జూన్) యూకలిప్టస్ కర్రల లోడ్‌తో వెళుతున్న ఓ లారీ ఈ మూలమలుపు వద్ద బోల్తా కొట్టిన సంఘటనలో రోడ్డుపై ఉన్న ఓ కానిస్టేబుల్, ఓ ఉపాధ్యాయుడు కర్రల కింద పడి అక్కడికక్కడే మృతి చెందారు. అంతకు ముందు కూడా అడపాదడపా ఇదే చోట వాహనాలు బోల్తా కొట్టిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఇద్దరి మృతి తర్వాత అప్పటికప్పుడు పోలీసులు, ఎన్‌హెచ్ అధికారులు కొంత హడావిడి చేసినా



పరిస్థితి మళ్లీ ఎక్కడవేసిన గొంగళిలాగానే ఉంది. ఎన్‌హెచ్ నిర్మాణం సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లో సర్కిల్ నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పినప్పటికీ దానిపై నేటికీ స్పష్టత రాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మూలమలుపుపై రోడ్డు కొంత అస్తవ్యస్తంగా ఉన్న పరిస్థితిని కూడా పలుమార్లు 'వార్త' లో కథనాలు ప్రచురితం కాగా మూడు రోజుల క్రితం సెంటర్ నుండి ఊళ్లోకి వెళ్లే రోడ్డును కొంతమేర సరి చేస్తున్నారు. ఈ పనులు జరుగుతుండగానే మంగళవారం ఉదయం మహబూబాబాద్ వైపు నుండి పత్తి లోడ్‌తో వస్తున్న ఓ ట్రాలీ వాహనం మూలమలుపుపై అదుపుతప్పి బోల్తా కొట్టింది. అధృష్టవశాత్తు ఆ సమయంలో రోడ్డుపై ఎవరు లేకపోవడం వేరే ప్రమాదానికి దారితీయలేదు. ట్రాలీ డ్రైవర్ కూడా సురక్షితంగా బయటపడ్డట్లు స్థానికులు తెలిపారు. ఆ తర్వాత జెసిబి సహాయంతో ట్రాలీని పైకి లేపారు. ప్రమాదకరంగా ఉన్న ఈ మూలమలుపు వద్ద వాహనాలు బోల్తా కొట్టకుండా ఎలాంటి ఏర్పాట్లు చేయాలో ఇప్పటికైనా అటు పోలీసులు, ఇటు ఎన్‌హెచ్ అధికారులు ఆలోచించాల్సిన అవసరం ఉందని పట్టణవాసులు అభిప్రాయపడుతున్నారు. ఎప్పుడు రద్దీగా ఉండే బస్టాండ్ సెంటర్‌లో ఈ మూలమలుపుపై ఇలాంటి ప్రమదాల వల్ల ఎప్పటికైనా భారీ ముప్పే పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




## క్షేత్రపాలకుడికి భక్తి శ్రద్ధలతో నిత్యార్చనలు

*హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్31, ప్రభాతవార్త:*



మండలంలోని బూరుగడ్డ గ్రామంలో కొలువై ఉన్నశ్రీ శాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీ నృసింహ వేణుగోపాలస్వామి పురాతన పుణ్యక్షేత్రం లో క్షేత్రపాలుకుడైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి మంగళవారం పంచామృత అభిషేకం, నిత్యార్చనలు అర్చకులు శాస్త్రోక్తంగా జరిపారు. సింధూరం, వివిధ రకాల పూలతో స్వామివారిని అలంకరి ంచారు .బెల్లంపానకం,వడపప్పు, బూరెలు, అరటిపండ్లు ,వడమాల ప్రసాదాలు స్వామి వారికి నివేదించి భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. ధనుర్మాసోత్స వాల్లో భాగంగా పదహారవ రోజు వేకువజామున సుప్రభాత సేవ, ఆరాధన, గోదా అమ్మవారికి అభిషేకం, అష్టోత్తర శతనామావళి తదితర నిత్య పూజలు జరిపారు . గోదాదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేషపూజలు నిర్వహించారు. అనంతరం స్వామిఅమ్మ వార్లకు , ఆల్వార్లకు, మంగళాశాసనములు , ఆండాళ్అమ్మవారికి పదహారవ పాశురం విన్నవించారు. ఆలయ ప్రాంగణంలో పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేసారు.ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ యరగాని గురవయ్య గౌడ్ , పాలకవర్గసభ్యులు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్కు మార్, మేరిగా కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణప్రసాద్, పెనుబెల్లి హనుమంతరావు, ఈవో లక్ష్మణరావు ,అర్చకులు ముడుంబై హరీష్కు మారాచార్యులు, కర్నాటి శ్రీనివాసరావు , పద్మావతి , జూలకంటి ఉపేందర్ రావ్, సురభి సైదులు, ముడుంబై లక్ష్మి, మంగమ్మ, నాగమణి, సక్కుబాయమ్మ,సంధ్య రాణి, ఆలయ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మానసిక ప్రశాంతత కావాలి

*కేసముద్రం, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



మానసిక ప్రశాంతతోనే విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతారని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఉదయం మోటివేషన్ అండ్ మెడిటేషన్ పై నిర్వహించిన కార్యక్రమం సందర్భంగా నిర్వాహకులు స్పష్టం చేసారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి తట్టుకొని విజయం సాధించడం ఎలా అన్న అంశంపై కూడా ఇంటర్మీడియట్ విద్యార్థులకు వివరించారు. మానసిక ప్రశాంతత కోసం విద్యార్థులు ప్రతినిత్యం మెడిటేషన్ చేయాలని సూచించారు. లక్ష్యసాధన కొరకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్నారు. సమయపాలన పాటిస్తూ ఏకాగ్రతతో చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ మధు, హైస్కూల్ గణిత ఉపాధ్యాయుడు యాదగిరి, కళాశాల అధ్యాపకులు రమేష్‌బాబు, కృష్ణప్రసాద్, కొమ్మాలు, సంతోష్, వీరన్న, రాంచందర్, సాంబరాజు, రాంప్రసాద్, సుధాకర్ పాల్గొన్నారు.

## గౌడ గీతాకార్మికుడు ఆత్మహత్య

*గూడూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



గూడూరు మండల కేంద్రానికి చెందిన గౌడ గీతాకార్మికుడు సమ్మెట లోకేశ్వర్ (48) మంగళవారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానిక బొమ్మాయికుంట ఆయకట్టు కింద ఉన్న తన పొలం వద్దకు ఆరోజు ఉదయం వెళ్లిన లోకేశ్వర్ సమీపంలోని ఓ చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందాడు. అటుగా వెళ్లిన వారు ఈ దృశ్యాన్ని చూసి కుటుంబ సభ్యులకు సమాచారమందించడంతో వారంతా అక్కడికి వెళ్లి చూడగా అప్పటికే లోకేశ్వర్ మృతి చెందడంతో బోరున విలపించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ గిరిధర్‌రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి విచారణ జరిపారు. గత కొంతకాలంగా మతి స్థిమితం సరిగా లేని పరిస్థితుల్లో ఆయన ఇలా ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## బహుమతుల, ఆకర్షణీయ ప్రకటనలకు మోసపోవదు

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :*




విద్యార్థులు సెల్ ఫోన్ లో వచ్చే వివిధ రకాల బహుమతుల ప్రకటనలను చూసి మోసపోవ ద్దని ఎస్ఐ ముత్తయ్య అన్నారు. మంగళవారం పట్టణం లోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల మోసాలు,ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువుకు సంబంధించిన అంశాలను మాత్రమే చూసి తెలుసు కోవాలని, ఇంటర్నెట్లో వచ్చే మోసపూరిత లింకులను ఓపెన్ చేసి వ్యక్తిగత, బ్యాంకు ఖాతాల వివరాలు వాళ్లకు తెలియజేసి నష్టపోకుండా జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. యుక్త వయసులో ఉన్న బాలికలు ప్రేమ ఇతర ఆకర్షణలకు దూరంగా ఉండి తల్లిదండ్రులు, గురువులు చెప్పిన విధంగా నడుచుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. జులాయి గా తిరిగే వారి వలలో పడి మోసపోవద్దని సూచించా రు. కొందరు ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ తదితర సామాజిక మాధ్యమా లలో ఆకర్షణీయంగా ఫోటోలు, కొటేషన్స్, ఇతర చిత్రాలను పెట్టి యువతులను మభ్యపెట్టి బ్లాక్ మెయిల్ కి పాల్పడుతున్నార న్నారు.అదేవిధంగా గంజాయి ఇతర మాదక ద్రవ్యాల జోలికి వెళ్ళొద్దని, ఎవరైనా విద్యార్థులు లేదా యువకులు వినియోగి స్తుంటే పోలీసులకు సమాచారం అందించాలని అలా సమాచారం ఇచ్చిన వారి పేర్లు రహస్యంగా ఉంచుతామని తెలిపారు. రహదారులపై ప్రయాణించే టప్పుడు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నా రు .కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమ ణారావు, ఏఎస్ఐ రమేష్, డీన్ ప్రేమ్ సాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో రాజాపేటలో భజన

*రాజపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త*

మర్కుకు శ్రీ భావానంద స్వామి వారి ఆశ్రమం ఆధ్వర్యంలో మార్గ శిర మాసం సోమవారం రాత్రి రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు జరిగాయి. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. ప్రసాద దాతలు సంధిల రామచందర్ గౌడ్ కొడుకు కోడలు సందుల భాస్కర్ గౌడ్ వాణి దంపతులు, మనుమరాలు మనవడు సంజవి,భాగ్యారాం గౌడ్ కుటుంబ సభ్యులు అందజేశారు.

## ఎల్బీనగర్ లో ఉచిత వైద్య శిబిరం రక్తదానం చేసిన యువత

*గరిడేపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త :*

మండలంలోని ఎల్బీనగర్ గ్రామంలో బి ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడలోని అపోలో రిచ్ హాస్పిటల్ వారు మంగళవారం ఉచిత వైద్య శిబిరం , రక్తదానం నిర్వహించారు. దీనిలో భాగంగా వృద్ధులకు బిపి,షుగర్,ఈసీజీ టెస్టులను ఉచితంగా నిర్వహించి వాటికి సంబంధించిన మందులను ఉచితంగా అందించారు. రక్తదాన శిబిరానికి పెద్ద ఎత్తున యువత ముందుకు వచ్చి పాల్గొని రక్తదానం చేయడం విశేషం. పలువురు స్థానిక బిఎస్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బోద సైదిరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఈ క్యాంపు నిర్వహించడం జరిగిందని బి ఎస్ ఆర్ యూత్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో బి.ఎస్.ఆర్ యూత్ సభ్యులు గోదా శ్రీనివాస్ రెడ్డి,సురభి వీరబాబు,ముదిరెడ్డి ప్రదీప్ రెడ్డి,కొప్పిశెట్టి వాసు,నరేష్,ఎల్లయ్య,బద్రి,సుమంత్,విజయ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

*బయ్యారం, ప్రభాత వార్త, డిసెంబర్ 31.*

బయ్యారం మండలంలోని బయ్యారం, కొత్తపేట, కోట గడ్డ, నామలపాడు పంచాయతీ పరిధిలోని పిఏసిఎస్ ,ఐకెపి ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలో సిబ్బంది రికార్డులను పరిశీలించి ధాన్యం కొనుగోలు బస్తాల నిలువలను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు రెండు, మూడు నిర్వహించడంపై కలెక్టర్ అక్కడ నిర్వాహకులను మందలించినట్లు రైతులు తెలిపారు. కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో ఒకే చోట నిర్వహించాలని



రైతులకు ఇష్టమున్నచోట కేంద్రాలు పెట్టి ధాన్యం నిలువ చేయరాదని సూచించారు. సెంటర్లో 2000ధాన్యం గన్నీ బస్తాలు నిలువలు ఎక్కడ అంటూ సిబ్బందిని ప్రశ్నించారు. మరోసారి ధాన్యం కొనుగోలు కేంద్రం ఒకే చోట ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులు ఇష్టమున్నచోట కేంద్రాలు అంటూ ప్రచారం చేయరాదని వారిని మందలించినట్లు సమాచారం. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, ధాన్యం ఎప్పటికప్పుడు మ్యాచ్చరు 16,17 శాతం వచ్చిన వాటిని గుర్తించి ,హమాలీలతో కాంటాలు నిర్వహించి, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దాన్యం లారీల ద్వారా మిల్లర్లకు తరలించాలని తాహశీల్దార్ బి. విజయను ,కొనుగోలు నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ రాంజీ, ఆర్ఐ నారాయణ, కలెక్టర్ పిఆర్ ఓ అశోక్ , కొనుగోలు కేంద్ర నిర్వాహకులు సతీష్ ,గణేష్ ,వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# బండ్లను ఓడలు.. ఓడలను బండ్లు చేసిన 2024కి వీడ్కోలు!

**కాలం ఎంత బలమైనదో నిరూపించిన సంవత్సరం 2024**
**అహంకారంతో విర్రవీగే వారికి కర్రు కాల్చి వాత పెట్టింది**
**ఏటికి ఎదురీదిన వారికి విజయాలను చేకూర్చిపెట్టింది**
**తమవి ఓడలు అనుకున్న వారివి బండ్లు అయిపోయాయి**
**తమవి బండ్లు అనుకున్నవారివి ఓడలు అయిపోయాయి**
**అందుకే 2024 రిమార్కబుల్ ఇయర్**
**కాలంలో కలసిపోతున్న 2024**
**చరిత్రలో ఎన్నో కీలక ఘట్టాలను లిఖించిందని అనుకోవచ్చు.**
**పిల్ల నియంతలకు గుణపాఠాలు - విర్రవీగిన వారికి విశ్రాంతి**

*హన్మకొండ బ్యూరో. డిసెంబరు 31. ప్రభాతవార్త*

చరిత్రలో నియంతలు ఎంతో మంది ఉంటారు. అందరూ కాలగర్భంలో కలిసిపోయారు. ఈ విషయం తెలిసి కూడా పిల్ల నియంతలూ అదే పని చేస్తూ ఉంటారు. వారందరికీ ఎంతో కాలం వేచి చూడకుండానే 2024 బుద్ధి చెప్పింది. ఎక్కడో పాతాళానికి పడేసింది. కష్టపడి పని చేయడమే తెలిసిన వారికి ఫలితాల గురించి బెంగ అవసరం లేదని భరోసా ఇచ్చి ముందుకు నడిపించింది 2024. తెలుగు రాష్ట్రాలను చూస్తే .. ఈ ఏడాది ఆరంభం.. ముగింపు ఎంత భిన్నంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రారంభంలో ఏపీ ఓ మాఫియా మినీ సామ్రాజ్యంగా ఉండేది. ఇప్పుడు జనజీవన స్రవంతిలోకి కలిసినట్లయింది. తెలంగాణలో ఏకపక్ష పాలనకు అవకాశం లేదని ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌కు చెరి సగం సీట్లు ఇచ్చారు. బీఆర్ఎస్‌కు విశ్రాంతి ఇచ్చారు. ఎవరెస్ట్ పైకి చంద్రబాబు, పవన్ బయటకు రాలేని పరిస్థితుల్లోని కేసీఆర్, జగన్‌రాజకీయాల్లో కాల మహిమ చాలా ఎక్కువ అని 2024 నిరూపించింది. అత్యంత గడ్డు పరిస్థితుల్ని ఎదుర్కొన్న చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లను ఈ ఏడాది ఎవరెస్ట్ పైన నిలుచోబెట్టింది. అదే సమయంలో కిరీటాలు పోగొట్టుకుని కేసీఆర్, జగన్ బయటకు రాలేని పరిస్థితికి వచ్చారు. రాజకీయాల్ని రాజకీయాలుగా చేసే వారు.. ఆటుపోట్లను సులువుగా తట్టుకుంటారు. కానీ రాజకీయాలను అర్థం చేసుకోలేక అయాచితంగా లభించిన విజయాలతో శత్రువుల్ని పెంచుకునేవారికి 2024 గట్టిగా బుద్ధిగా చెప్పింది. మోదీకి హెచ్చరికలు పంపిన 2024దేశంలో కాంగ్రెస్ పార్టీకి ఇంకా మోదీని ఎదుర్కొని విజయం సాధించేంత శ్రమించలేదని ప్రజలు తీర్పిచ్చారు. నిరంతరం రాజకీయం చేసే మోదీ ముందు రాహుల్ గాంధీ తేలిపోతున్నారన్న విషయం స్పష్టం. స్వయంగా బీజేపీ ఓడిపోతే తప్ప కాంగ్రెస్ కు గెలుపు అవకాశాలు ఎంత మాత్రం లేవని క్లారిటీ వస్తోంది. కాంగ్రెస్ గెలవాలి అన్న భావన తీసుకు వచ్చేవిషయంలో రాహుల్ విఫలం కావడంతో కాంగ్రెస్ పరిస్థితి ఎక్కడ ఉన్నది అక్కడే అన్నట్లుగా మారిపోయింది. బీజేపీ మూడోసారి అత్యధిక సీట్లు గెలిచి చివరి దశలో కూటమిలో చేర్చుకున్న పార్టీల సాయంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అంటే బీజేపీకి కూడా 2024 గట్టి హెచ్చరికలను పంపినట్లే అనుకోవచ్చు. మిడిమాలం ట్రంప్‌కు మళ్లీ పగ్గాలు - 2025కి డేంజర్ బెల్స్ 2024 ఏడాది ప్రపంచగతిని మార్చడానికి ఓ అడుగుపడింది. ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా గెలిచారు. 2025 జనవరిలో ఆయన బాధ్యతలు చేపడతారు. ఆయన ప్రకటనలు ఇప్పటికే అగ్రరాజ్య అధ్యక్షుడి స్థాయికి లేవని తేలిపోతోంది. ఇతర దేశాలను కలుపుకుంటానని రెచ్చిపోవడం.. తన సొంత దేశంలో ప్రజల మధ్య రేసిజం పెంచుకునేలా చేయడం వంటివి పెనుసవాళ్లు తెచ్చి ఎట్టను న్నాయి. అందుకే 2025 కి డేంజర్ బెల్స్ గట్టిగానే మోగుతున్నాయి. అంతా మంచి జరగాలనే ఆశిద్దాం..!

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క

*కొత్తగూడ డిసెంబర్ 31 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు యువతీ యువకులకు ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఆర్డబ్ల్యూఎస్ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాత వ్యసనాలను విడిచిపెట్టి నూతన ఆశయాలు లక్ష్యాలతో నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాలి, అప్పుడే జీవితంలో వెలుగులు పూస్తాయి. ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో అంతా భాగస్వాములు కండి సంతోషమైన జీవితం వేరు అర్థవంతమైన జీవితం వేరు.. క్షణికమైన సంతోషం కోసం అర్థవంతమైన జీవితాన్ని ఆగం చేసుకోవద్దన్నారు. క్షణికమైన సంతోషం కోసం డ్రగ్స్ బారిన పడకండి. దుర్మార్గమైన డ్రగ్స్ ను ధ్వంసం చేద్దాం ఆరోగ్య తెలంగాణ ను నిర్మించుకుందాం అన్నారు. విలువలతో కూడుకున్న జీవిత లక్ష్యంతో నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాలని మీ ఇంటి ఆడపడుచు గా, సీతక్కగా కోరుకుంటుంది. మద్యం సేవించి వాహనాలు నడపకండి వేగంతో ప్రయాణాలు చేసి ప్రమాదాలను కొని తెచ్చుకోకండి డ్రగ్స్ రహిత తెలంగాణ రాష్ట్రం కోసం అందరం ప్రతిన భూనుదాం అందరికీ హ్యాపీ న్యూ ఇయర్ తెలిపారు.

# రక్షణరంగంలో విస్తృత ఉద్యోగ అవకాశాలు

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 31 ప్రభాతవార్త :*



రక్షణ రంగంలో విస్తృత ఉద్యోగ అవకాశాలు అని వరంగల్ తెలంగాణా 10వ కంపెనీ ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్.ఎస్.రామదురై అన్నారు. విశ్వవిద్యాలయ గణితశాస్త్ర విభాగ సెమినార్‌హాల్‌లో విభాగఅధిపతి డాక్టర్ ఆర్.భారవిశర్మ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మిలిటరీలో ఉన్న ఉద్యోగ అవకాశాలు వివరించారు. భారత సైన్యంలో, సైనిక సేవలరంగంలో ఉన్న అవకాశాలు, వాటిని సాధించే విధానం, ఉన్నటువంటి పోటిపరిక్షలు, మిలిటరీలో చేరిన అభ్యర్థులకు ఉన్న సదుపాయాలు, అవకాశాలు, అధికారాలు గురుంచి వివరించారు. దీనితో పాటు మిలిటరీలో చేరడానికి ఉన్న ముఖ్యపోటి పరిక్షలు ఎన్.డి.ఎ., సి.డి.ఎస్. పరిక్షలవిధానం గురుంచి వివరించారు. మేజర్ సుబేదార్ రఫీతోకలిసి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసారు. డాక్టర్ ఎల్.పి.రాజ్‌కుమార్, డాక్టర్ తిరుమలాదేవి, డాక్టర్ బి.ఎస్.ఎల్ సౌజన్య, డాక్టర్ సోమయ్య, విశ్రాంత విభాగ అధ్యాపకురాలు డాక్టర్ టి.సుమతి ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

# న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పల్లా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జనగామ నియోజకవర్గంలోని ప్రజలందరికి కూడా 2025న్యూఇయర్ శుభాకాంక్షలను నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలోని ప్రతీ ఎకరాకు సాగునీరు అందేలా కృషి చేస్తానని, ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. న్యూ ఇయర్ సందర్భంగా యువత మద్యపానం సేవించకుండా నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యుల సమక్షంలో మిఠాయిలు పంచుకుని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షిస్తూ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియచేశారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి శ్రీ కిరణ్ ఖరే

*ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి :*



ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి అని జయశంకర్ భూపాలపల్లి ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో పదవీవిరమణ పొందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ యాటకాల సుధాకర్ ను ఎస్పి సన్మానించారు. గత 41 ఏళ్లుగా పోలీస్ శాఖలో పనిచేసి సేవలు అందించడం అభినందనీయం అన్నారు. పదవి విరమణ అనంతరం ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనకు తెలియజేయాలని ఎస్పి కిరణ్ ఖరే సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ వేముల శ్రీనివాస్, రిజర్వు ఇన్స్పెక్టర్ నగేష్, జిల్లా పోలీస్ అధికార సంఘం నేత యాదిరెడ్డి, పదవి విరమణ పొందిన సుధాకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

## డాక్టర్ ఎంపీ కడియం కావ్య

*ప్రభాతవార్త సుబేదారి:*



వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో నూతన సంవత్సరం సుఖశాంతులు నింపాలన్నారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని, అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. గతాన్ని సమీక్షించుకుని బంగారు భవిష్యత్తు నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి ఇంటా సంతోషాలు వెల్లి విరియాలని, ప్రతి ఒక్కరూ ఆనందకరమైన జీవితం గడపాలని కోరుకుంటున్నానన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలు నిర్దేశించుకుని, వాటిని సాధించేలా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా మరోసారి రాష్ట్ర, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# కామర్స్‌అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో సునీతకు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 31 ప్రభాతవార్త :*



కాకతీయ విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగ పరిశోధికురాలు మాలోత్ సునీతకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కె.రాజేందర్ డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ మాలోత్ సునీత "ఉమెన్ ఎంపవర్మెంట్ త్రో మైక్రో ఫినన్స్ ఏ కేస్ స్టడి అఫ్ వరంగల్ డిస్ట్రిక్" అనే అంశంపై ఆచార్య డి.సక్రియ పర్యవేక్షణలో పూర్తి చేశారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం లచ్చిరాంతండ గ్రామానికి చెందిన మాలోతు బాబు కుమార్తె అయిన డాక్టర్ సునీతకు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలియచేశారు.